
# భారతశక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 254 | హైదరాబాద్ | శుక్రవారం 03-04-2026 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

అమెరికాలో 'సికాడా' కలకలం

## భారత్‌కు పొంచి ఉన్న ముప్పు?



హైదరాబాద్‌లో ఐప్యాక్ కార్యాలయాలపై

## ఈడీ దాడులు

11లో

- సికింద్రాబాద్‌లోని తహసీల్దారు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- ప్రభుత్వం తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించిన మహిళ
- ఆ బంగారం ఇస్తామని చెప్పడంతో అల్లుడు అడుగుతున్నాడన్న మహిళ

రేవంత్ సర్కార్ తీపి కబురు

# రాష్ట్రంలో 2 లక్షల కొత్త పెన్షన్లు!

- చేయూత కింద 2 లక్షల కొత్త పెన్షన్లకు ప్రభుత్వం ఆమోదం
- బడ్జెట్‌లో రూ.233 కోట్లు కేటాయించిన రేవంత్ సర్కార్
- మూడేళ్లుగా పేరుకుపోయిన 12 లక్షలకు పైగా దరఖాస్తులు
- లబ్ధిదారుల ఎంపిక అధికారులకు అతిపెద్ద సవాల్



11లో



దేశాన్ని మళ్లీ నిర్మిద్దాం

## ఖమేనీ పిలుపు..



11లో

- అమెరికాజాయినిస్ట్ దాడులతో ధ్వంసమైన దేశాన్ని పునర్నిర్మించాలని ఇరాన్ సుప్రీం లీడర్ పిలుపు
- మినాబ్‌లో బాలికల పాఠశాలపై దాడిలో 186 మంది మరణించారని వెల్లడి
- ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళిగా దేశవ్యాప్తంగా మొక్కలు నాటాలని ప్రజలకు సూచన
- శత్రువులు పర్యావరణాన్ని కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారని ఆరోపణ
- ఇస్లామిక్ రిపబ్లిక్ డే సందర్భంగా దేశ ప్రజలకు మొజ్తబా ఖమేనీ సందేశం



11లో

చంద్రుడి వద్దకు ఐఫోన్లతో వ్యోమగాములు

## నాసా చరిత్రాత్మక నిర్ణయం

- ఆర్టెమిస్-2 మిషన్‌లో వ్యోమగాములు వ్యక్తిగత ఐఫోన్లు తీసుకువెళ్లేందుకు నాసా అనుమతి
- సుమారు 50 ఏళ్ల తర్వాత చంద్రుడి వద్దకు వెళ్తున్న తొలి మానవసహిత యాత్ర ఇది
- ఈ ఫోన్లు ఏరోప్లేన్ మోడ్‌లో పనిచేస్తాయని, కేవలం కెమెరాలుగా ఉపయోగపడతాయన్న నాసా
- 10 రోజుల పాటు కొనసాగనున్న నలుగురు వ్యోమగాములతో కూడిన ఈ యాత్ర

హర్మూజ్ సెగ నుంచి భారత్‌కు విముక్తి..

## ఇరాన్ అభయం!



11లో

- హర్మూజ్ జలసంధిలో భారత నౌకల భద్రతపై ఆందోళన వద్దన్న ఇరాన్
- ఇజ్రాయెల్, అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో జలసంధిపై ఆంక్షలు
- ఇప్పటివరకు 8 భారత నౌకలను సురక్షితంగా బయటకు పంపిన ఇరాన్
- భారత్‌కు రావాల్సిన మరో 19 నౌకలు ఇంకా జలసంధిలోనే చిక్కుకుపోయిన వైనం
- భారత్, చైనా, రష్యా వంటి మిత్ర దేశాలకు మాత్రమే అనుమతిస్తున్నట్లు ప్రకటన

ఇక అమరావతికి తిరుగులేదు..

## రాష్ట్రానికి కొత్త శకం మొదలైంది

- రాజ్యసభలోనూ ఆమోదం పొందిన అమరావతి బిల్లు
- అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తించిన పార్లమెంట్
- ఇది చారిత్రక ఘట్టమని అభివర్ణించిన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు ప్రత్యేక కృతజ్ఞతలు
- రైతుల త్యాగాలకు దక్కిన గౌరవమని వ్యాఖ్య



11లో



11లో


## పొరుగుదేశం తోకజాడిస్తే ఊరుకోం

- భారత్ ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని కేంద్రమంత్రి హెచ్చరిక
- పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండా హెచ్చరించిన రాజ్‌నాథ్
- ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదన్న కేంద్రమంత్రి

## కిషన్ రెడ్డికి రేవంత్ డైరెక్షన్

హరీశ్ రావు ట్వీట్ వైరల్

- రాజ్యసభలో కిషన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారన్న హరీశ్ రావు
- ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టిన పాపంలో కిషన్ రెడ్డి పాత్ర ఉందని ఆరోపణ
- రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రచారాన్నే కిషన్ రెడ్డి ప్రస్తావించారన్న హరీశ్ రావు



11లో

భారత శక్తి

# ఆమె ఆస్తి ? ఆమె ఇష్టం

ఆధునిక సమాజంలో మహిళా సాధికారతకు అసలైన అర్థం ఆమె ఆర్థిక స్వాతంత్ర్యం. భారతీయ సమాజంలో వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు, రెండు కుటుంబాల ఆర్థిక ప్రయాణం కూడా. నేటి ఆధునిక కాలంలో చాలా వరకు భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తున్నారు. ఉమ్మడి లక్ష్యాల కోసం కలిసి ఆస్తులు కొంటున్నారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ బంధం విడాకుల వరకు వెళ్తే.. మరి వారు ఇద్దరూ కలిసి కొనుగోలు చేసిన ఆస్తి ఎవరిది? అనే ప్రశ్న వివాదంగా మారుతోంది. ఇటీవల '1 ఫైనాన్స్' నిర్వహించిన అధ్యయనం ప్రకారం, విడాకులు తీసుకున్న వారిలో 67 శాతం మంది తాము విడిపోకముందే తీవ్రమైన ఆర్థిక విభేదాలు ఎదుర్కొన్నట్లు తేలింది. అంతేకాకుండా, 43 శాతం కేసుల్లో విడాకులకు ప్రధాన కారణం ఆర్థిక సమస్యలే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో వైవాహిక ఆస్తుల యాజమాన్యంపై చట్టం ఏం చెబుతోంది? ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన కీలక తీర్పు ప్రాధాన్యత ఏమిటి? అనే అంశాలను చూద్దాం. టైటిల్ డీడ్ వర్సెస్ కంట్రిబ్యూషన్: చట్టం ఏం చెబుతోంది? 1955 హిందూ వివాహ చట్టం ప్రకారం, ఆస్తి ఎవరి పేరు మీద ఉంటే వారే యజమాని అనేది ప్రాథమిక సూత్రం. కేవలం పెళ్లి చేసుకున్నంత మాత్రాన భర్త ఆస్తిలో భార్యకు లేదా భార్య ఆస్తిలో భర్తకు సగం వాటా దానంతట అదే రాదు. ఇటీవల అమిష్ అగర్వాలా కేసులో తెలంగాణ హైకోర్టు ఒక స్పష్టమైన తీర్పునిచ్చింది. భర్త పేరు మీద ఉన్న నివాస ఆస్తిలో తనకూ వాటా కావాలని భార్య కోరగా కోర్టు దాన్ని తోసిపుచ్చింది. 'వివాహం జరిగినంత మాత్రాన స్థిరాస్తిపై ఉమ్మడి యాజమాన్యం ఏర్పడదు' అని కోర్టు స్పష్టం చేసింది. ఆస్తి కొనుగోలులో తమ ఆర్థిక భాగస్వామ్యం ఉందనడానికి బ్యాంకు స్టేట్‌మెంట్లు వంటి పక్కా ఆధారాలు చూపాలని న్యాయస్థానం పేర్కొంది. వినీతా సక్సేనా కేసు మినహాయింపు. సుప్రీంకోర్టు కొన్ని సందర్భాల్లో దీనిపై విభిన్నంగా స్పందించింది. వినీతా సక్సేనా వర్సెస్ పంకజ్ పండిట్ (2006) కేసులో ఆస్తి భర్త పేరు మీద ఉన్నప్పటికీ భార్యకు అనుకూలంగా తీర్పు వచ్చింది. గృహిణిగా ఆమె అందించిన సేవలు, ఇంటి నిర్వహణలో ఆమె పడిన శ్రమను 'పరోక్ష సహకారం'గా గుర్తించి హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 27 కింద ఆమెకు హక్కు కల్పించింది. నేటికీ చాలామందిలో ఆస్తి విషయంలో కొన్ని తప్పుడు అవగాహనలు ఉన్నాయి. 1 ఫైనాన్స్‌లో విల్, ఎస్టేట్ ప్లానింగ్ హెడ్ శ్రద్ధా నీలేశ్వర్ కొన్ని కీలక విషయాలను వివరించారు. తాను తెలిపిన వివరాలు కింది విధంగా ఉన్నాయి. పెళ్లయ్యాక కొన్న ఆస్తిలో భాగస్వామికి ఆటోమేటిక్‌గా 50% వాటా రాదు. 'షమీమా ఫరూకీ వర్సెస్ షాహిద్ ఖాన్ (2015)' కేసు ప్రకారం, ఆస్తిలో నివసించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప, పూర్తి యాజమాన్య హక్కులు ఉండవు. చాలామంది పన్ను ఆదా కోసం ఒకరి పేరు మీదనే ఆస్తులు కొంటారు, కానీ విడాకుల సమయంలో ఇది రెండో వ్యక్తికి చట్టపరమైన ఇబ్బందులు కలిగిస్తోంది. ప్రస్తుతం 42 శాతం మంది పురుషులు తమ సంపాదనలో సగటున 38 శాతాన్ని భరణం లేదా వివాహ సంబంధిత రుణాలకే వెచ్చిస్తున్నారు. ఇది ఆర్థిక ప్రణాళికలో రికార్డుల ప్రాధాన్యతను చెబుతోంది. నిపుణుల సూచనలు. భవిష్యత్తులో ఆస్తి తగాదాలు తప్పించుకోవడానికి కొనుగోలు సమయంలోనే భార్యాభర్తలిద్దరి పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించాలి. దీనివల్ల సెక్షన్ 80సీ, సెక్షన్ 24(ఎ) కింద ఇద్దరూ పన్ను మినహాయింపు పొందవచ్చు. డౌన్ పేమెంట్స్ లేదా ఈఎంఐలు చెల్లించినప్పుడు ఆ లావాదేవీల రికార్డులను, బ్యాంక్ స్టేట్‌మెంట్లను భద్రపరుచుకోవాలి. ఆస్తిలో ఎవరి వాటా ఎంతో దస్తావేజుల్లోనే పేర్కొనడం ఉత్తమం. వివాహం అనేది నమ్మకంతో కూడిన బంధం అయినప్పటికీ, ఆర్థిక విషయాల్లో పారదర్శకత ఉండటం నేటి కాలంలో అత్యవసరం. చట్టపరమైన చిక్కులు రాకముందే మేల్కొని ఆస్తులకు సంబంధించిన సరైన పత్రాలను సిద్ధం చేసుకోవడం ఇరు పక్షాలకు శ్రేయస్కరం. తాజాగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వెలువరించిన ఒక తీర్పు ఈ విషయాన్ని మరోసారి ఘంటాపథంగా నొక్కి చెప్పింది. "భార్యకు పుట్టింటి నుండి వచ్చిన ఆస్తిపై భర్తకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కు ఉండదు" అని స్పష్టం చేస్తూ, మహిళల ఆత్మగౌరవానికి మరియు ఆస్తి హక్కులకు న్యాయస్థానం ఒక గట్టి రక్షణ కవచాన్ని నిర్మించింది. ఈ కేసులో హైకోర్టు ధర్మాసనం అత్యంత కీలకమైన అంశాలను ప్రస్తావించింది. మహిళలు తమ పుట్టింటి (తల్లిదండ్రుల) నుండి వారసత్వంగా పొందిన ఆస్తిపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటారని తేల్చి చెప్పింది. ఆ ఆస్తిని ఎవరికి ఇవ్వాలి? ఎప్పుడు అమ్మాలి? ఎవరికి బహుమతిగా ఇవ్వాలి? అనే నిర్ణయం కేవలం ఆ మహిళదే. ఈ ప్రక్రియలో భర్త అనుమతి గానీ, సమ్మతి గానీ అవసరం లేదు. వివాహం జరిగినంత మాత్రాన భార్య ఆస్తిపై భర్తకు సహజసిద్ధమైన హక్కులు లభించవు. హిందూ వారసత్వ సవరణ చట్టంలోని సెక్షన్ 15(2)(జీ) ప్రకారం, ఒక మహిళకు ఆమె పుట్టింటి నుండి వచ్చిన ఆస్తి, ఆమెకు సంతానం లేని పక్షంలో తిరిగి ఆమె తండ్రి వంశానికే చెందాలి తప్ప అత్తగారింటికి కాదు. ఈ వివాదం ఒక ఆసక్తికరమైన మలుపు నుండి మొదలైంది. ఒక మహిళ తనకు తన తల్లిదండ్రుల నుండి వచ్చిన ఆస్తిని తన మనవరాలికి ఇష్టపూర్వకంగా రాసిచ్చింది. అయితే, "భార్య ఆస్తిలో భర్తగా నాకు వాటా ఉండాలి" అంటూ ఆమె భర్త కోర్టు మెట్లు ఎక్కారు. భార్య ఆస్తిపై భర్తకు హక్కు ఉంటుందనే పాతకాలపు ఆలోచనా ధోరణిని హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఆస్తి ఏ మూలాల నుండి వచ్చిందో, ఆ వంశ గౌరవాన్ని కాపాడటమే చట్టం ఉద్దేశమని కోర్టు స్పష్టం చేసిందిఈ తీర్పు కేవలం ఒక చట్టపరమైన నిర్ణయం మాత్రమే కాదు, ఇది మహిళల 'ఆర్థిక సార్వభౌమాధికారం' పై వేసిన ముద్ర."మహిళ కేవలం ఇంటిని నడిపే గృహిణి మాత్రమే కాదు.. తన ఆస్తిని పాలించే రాణి కూడా!" పుట్టింటి ఆస్తిని భర్త పేరు మీద మార్చాలని ఒత్తిడి చేసే వారికి ఈ తీర్పు ఒక హెచ్చరిక. ఆర్థికంగా మహిళ బలంగా ఉన్నప్పుడే సమాజంలో ఆమెకు నిజమైన గౌరవం లభిస్తుంది. ఈ తీర్పు ఆ నమ్మకాన్ని రెట్టింపు చేసింది. అత్తగారింటి వేధింపులకు, బలవంతపు ఆస్తి బదిలీలకు ఈ తీర్పు ఒక శాశ్వత పరిష్కారంగా నిలవనుంది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఈ ప్రగతిశీల తీర్పు న్యాయ చరిత్రలో ఒక మైలురాయి. మహిళల హక్కులను కాలరాసే ఏ శక్తినైనా చట్టం సహించదని ఈ తీర్పు నిరూపించింది. ఇది ఉమెన్ పవర్ కు దక్కిన అసలైన విజయం! ఇకపై మహిళా వారసత్వ ఆస్తి విషయంలో ఆమె మాటే శాసనం.. ఆమె నిర్ణయమే అంతిమం!

# ఇమేజ్ ను డ్యామేజ్ చేస్తున్న మావిగన్...

విజయవాడ, ఏప్రిల్ 2,

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత ఐదేళ్లుగా 'రాజధాని' అనే అంశం ఒక ముగింపు లేని ప్రహసనంలా సాగుతోంది. మూడు రాజధానులంటూ గతంలో చేసిన ప్రయోగాలు విఫలమై, ప్రస్తుతం అమరావతికి పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పిస్తున్న తరుణంలో, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాజాగా తెరపైకి తెచ్చిన 'మావిగన్' అనే వింత పేరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాస్యాస్పదంగా మారింది. సీరియస్ రాజకీయాలు చేయాల్సిన సమయంలో జగన్ ఇలాంటి వింత పేర్లతో ముందుకు రావడంపై నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా విరుచుకుపడుతున్నారు. అక్షరాలను కలిపి ఏదో ఇంటర్నేషనల్ బ్రాండ్ పేరులా వినిపిస్తున్న ఈ 'మావిగన్' అనే పదం వినగానే జనం నోరెళ్లబెడుతున్నారు. అసలు ఈ పేరు ఎక్కడ నుండి పుట్టింది? దీని వెనుక ఉన్న లాజిక్ ఏంటి? అని ఆరా తీస్తున్నారు. రాజధాని విషయంలో ఇప్పటికే ప్రజల్లో ఉన్న గందరగోళాన్ని తొలగించాల్సింది పోయి, ఇలాంటి అల్లాటప్పా పేర్లతో కాలయాపన చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "గతంలో మూడు రాజధానులు అన్నారు, ఇప్పుడు ఈ కొత్త 'గన్' ఎక్కడి నుండి వచ్చింది?" అంటూ సామాన్యులు జోకులు వేసుకుంటున్నారు. ఈ 'మావిగన్' పేరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించిన తీరు ఇప్పుడు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతోంది. మీడియా ప్రతినిధులు ఈ పేరును ప్రస్తావించగానే, పవన్ కళ్యాణ్ ఆపుకోలేక నవ్విన తీరు జగన్ రాజకీయ పరిజ్ఞానంపై ఆయనకున్న అభిప్రాయాన్ని స్పష్టం చేసింది. "ఇన్ని వింత పేర్లు వీరికి ఎక్కడ దొరుకుతాయో ఏమో!" అన్నట్లుగా పవన్ ఇచ్చిన ఆ వెటకారపు నవ్వు, జగన్ ప్రతిపాదన ఎంత సిల్లీగా ఉందో చెప్పకనే చెప్పిఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన వ్యక్తి, ఇలాంటి హాస్యాస్పదమైన మాటలతో నవ్వులపాలవ్వడం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పవన్ నవ్వు జగన్ వైఖరికి ఒక బలమైన మౌన కౌంటర్ లా మారిందని చర్చించుకుంటున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన ఎక్స్, వాట్సాప్ గ్రూపుల్లో 'మావిగన్' పై రచ్చ మామూలుగా లేదు. "మావిగన్ అంటే ఏదో కొత్త రకమైన విదేశీ తుపాకీ పేరులా ఉంది" అని కొందరు సెటైర్లు వేస్తుంటే, మరికొందరు "సీజన్ మారినప్పుడల్లా రాజధాని పేరు మార్చడం జగన్ కే చెల్లింది" అని విమర్శిస్తున్నారు. జగన్ పాత వీడియోలను, ఇప్పటి మావిగన్ మాటలను కలిపి నెటిజన్లు క్రియేటివ్ పేరడీ వీడియోలు సృష్టిస్తున్నారు. ఒక సీరియస్ రాజకీయ అంశాన్ని జగన్ కామెడీ షోగా మార్చేశారని, అందుకే ఆయనను విమర్శించాలన్నా జాలి వేస్తోందని నెటిజన్లు 'పాపం జగన్' అంటూ హ్యాష్ ట్యాగ్‌లు ట్రెండ్ చేస్తున్నారు. అమరావతిని అడ్డుకోవడానికి జగన్ ఎన్ని దారులు వెతికినా చివరకు ఇలాంటి సిల్లీ ప్రతిపాదనల దగ్గరే ఆగిపోతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్లమెంట్ చట్టం చేస్తున్నా సరే, ఇంకా ఏదో ఒక వింత పేరుతో కాలయాపన చేయడం వల్ల పార్టీకే నష్టమని వైసీపీ నేతలు కూడా లోలోపల మదనపడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తానికి, 'మావిగన్' పేరుతో జగన్ రెడ్డి తన రాజకీయాల్లో మరో 'సెల్ఫ్ గోల్' వేసుకున్నారని స్పష్టమవుతోంది. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన రాజధాని అంశాన్ని ఒక కుళ్లు జోక్ స్థాయికి తగ్గించేలా జగన్ వ్యవహరించడం శోచనీయమని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఒకవేళ ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం అయితే, అది బెడిసికొట్టి జగన్ ఇమేజ్‌ను మరింత డ్యామేజ్ చేసిందనడంలో అతిశయోక్తి లేదు.

# హైదరాబాద్ కు రెండు విమాన సర్వీసులు

విజయవాడ, ఏప్రిల్ 2,

ఏపీ నుంచి కొత్తగా పలు విమాన సర్వీసులు ప్రారంభంకానున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌కు కనెక్టవిటీని పెంచేలా ఈ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. రాజమహేంద్రవరం నుంచి మూడు కొత్త సర్వీసులు ప్లాన్



చేయగా.. తాజాగా విజయవాడ నుంచి హైదరాబాద్‌కు కొత్తగా మరో రెండు విమాన సర్వీసులు ప్రారంభించనున్నారు. ఈ నెల 10 నుంచి ఒక విమాన సర్వీసు, 17 నుంచి మరో సర్వీస్ అందుబాటులోకి రానుంది విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి హైదరాబాద్‌కు రెండు కొత్త విమాన సర్వీసులు నడపనున్నట్లు విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ నెల 10 నుంచి ఫ్లై-91 ఎయిర్‌లైన్స్ సంస్థ ఈ రెండు సర్వీసులు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త విమాన సర్వీస్ హైదరాబాద్‌లో ఉదయం 6.05 గంటలకు బయల్దేరి ఉదయం 7.10 నిమిషాలకు విజయవాడ చేరుకుంటుంది అన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో విజయవాడ నుంచి ఉదయం 07:30గంటలకు బయలుదేరి ఉదయం 08:40గంటలకు హైదరాబాద్‌కు వెళుతుందన్నారు., ఈనెల 17 నుంచి ఫ్లై-91 ఎయిర్‌లైన్స్ సంస్థకు చెందిన మరో సర్వీసు హైదరాబాద్-విజయవాడ మధ్య అందబాటులోకి వస్తుందని లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ విమానం 10:10 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరి.. ఉదయం 11:30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటుందని ప్రకటించారు. ఈ రెండు సర్వీసుల్లో విమాన ఛార్జీలు రూ. 4వేల నుంచి రూ. 8 వేల మధ్య ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఈ రెండు విమాన సర్వీసుల్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రజలకు ప్రజలకు విమానయానాన్ని మరింత చేరువ చేయడంతో పాటు.. ప్రధాన నగరాల మధ్య విమానయాన అనుసంధానానికి ఉడాన్ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలోని కడప, కర్నూలు విమానాశ్రయాలను ఉడాన్ ఫథకం కింద అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారువిజయవాడ మాత్రవే కాదు రాజమహేంద్రవరం నుంచి కూడా కొత్తగా మూడు విమాన సర్వీసులు ప్రారంభంకానున్నాయి. ఈ సర్వీసులు కూడా రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్‌కు నడపనున్నారని ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడ నుంచి విమాన సర్వీసుల సంఖ్య పెరిగింది. హైదరాబాద్‌తో పాటూ మరికొన్ని నగరాలకు విమానాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇటీవల విజయవాడ నుంచి హైదరాబాద్‌కు బోయింగ్ విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. విజయవాడ రాజధాని అమరావతి ప్రాంతానికి సమీపంలో ఉండటంతో ప్రయాణికుల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతోంది.. దీంతో రద్దీ కనిపిస్తోంది.

# ఏప్రిల్ లోనే గూగుల్ డేటా సెంటర్ భూమి పూజ

విశాఖపట్టణం, ఏప్రిల్ 2,

విశాఖపట్నం జిల్లాలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు చకచకా అడుగులు పడుతున్నాయి. తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే భూములు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయా భూములలో జంగల్ క్లియరెన్స్ పనులు చేపడుతున్నారు. ఈ పనులు కూడా ముగింపు దశకు చేరుకుంటున్నాయి. మరోవైపు గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి ఈ నెలలోనే భూమి పూజ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. విశాఖపట్నం జిల్లాలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు




పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆనందపురం మండలంలోని తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. డేటా సెంటర్ ప్రాజెక్టు కోసం కేటాయించిన భూముల్లో అధికారులు జంగల్ క్లియరెన్స్ పనులు చేపడుతున్నారు. డేటా సెంటర్ కోసం తర్లువాడలోని సర్వేనంబర్ ఒకటిలో ఉన్న 308 ఎకరాలను ఏపీ ప్రభుత్వం గూగుల్ సంస్థకు కేటాయించింది. అలాగే ఆయా భూముల రైతులకు ఇప్పటికే నష్టపరిహారాన్ని జమ చేసింది. గూగుల్ డేటా సెంటర్‌కు కేటాయించిన భూములలో మామిడి, జీడి మామిడి వంటి తోటలు, ఇతర చెట్లు ఉన్నాయి. వీటిని తొలగించే పనిని ఏపీ ప్రభుత్వం ఏపీఐఐసీకి అప్పగించింది. ఏపీఐఐసీ ఓ కాంట్రాక్టర్‌కు ల్యాండ్ స్కేపింగ్ పనులు అప్పగించింది. ఈ నేపథ్యంలో సదరు కాంట్రాక్ట్ సంస్థ జంగల్ క్లియరెన్స్ పనులు చేపట్టగా.. మెజారిటీ పనులు పూర్తయ్యాయి. భూమిని చదును చేయాల్సి ఉంది. మరోవైపు ఏప్రిల్ నెలలోనే గూగుల్ డేటా సెంటర్ నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే పనులు వేగవంతం చేశారు. మరోవైపు గూగుల్ అనుబంధ సంస్థ అయిన రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని నోటిఫైడ్ భాగస్వామ్య సంస్థ కలిసి 1000 మెగావాట్ల సామర్థ్యంతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ఈ డేటా సెంటర్ కోసం15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు కోసం ఏపీ ప్రభుత్వం తొలుత విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో 480 ఎకరాలు కేటాయించింది. అయితే గూగుల్ ప్రతినిధులు అదనపు భూములు కోరటంతో.. ఏపీ ప్రభుత్వం రాంబిల్లిలో 174.8 ఎకరాలు, తర్లువాడ లో 266.6 ఎకరాలు, అడవివరంలో 160 ఎకరాలను కలిపి 601.4 ఎకరాలను కేటాయించింది. ముందుగా అనుకున్న ప్రకారం తొలుత తర్లువాడలో డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్ల కోసం ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఇటీవలే విశాఖపట్నంలో పర్యటించారు. ఏపీఐఐసీ అధికారులతో తర్లువాడ భూములను పరిశీలించారు. ఈ క్రమంలోనే జంగల్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేశారు.

# యానిమేటర్లకు 5 జీ న్యూస్

విజయవాడ, ఏప్రిల్ 2,

ఏపీ ప్రభుత్వం రెండు నెలల క్రితం యానిమేటర్లకు ఇచ్చిన హామీ ఇచ్చిన హామీని త్వరలోనే నెరవేర్చనుంది. యానిమేటర్లందరికీ 5జీ మొబైల్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే అధికారులు జిల్లాలకు మొబైల్స్‌ను పంపించారు. త్వరలోనే యానిమేటర్లకు మొబైల్స్‌ను పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. యానిమేటర్లకు ఇస్తున్న ఒక్కో ఫోన్ విలువ రూ. 15 వేలు.. ఈ కొత్త మొబైల్స్ ద్వారా సేవల్ని మరింత వేగవంతం చేస్తామని యానిమేటర్లు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యానిమేటర్లకు (వీవోఏ) తీపికబురు చెప్పింది. రెండు నెలల క్రితం చెప్పిన విధంగా యానిమేటర్లకు 5జీ మొబైల్స్‌ను అందించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు జిల్లాలకు మొబైల్స్‌ను ఇప్పటికే పంపించారు.. అవి డీఆర్డీఏ కార్యాలయాలకు చేరాయి. త్వరలోనే మొబైల్స్‌ను యానిమేటర్లకు పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. యానిమేటర్లకు ఇస్తున్న ఒక్కో ఫోన్ ధర రూ. 15 వేల వరకు ఉంటుందని చెబుతున్నారు. ఈ మొబైల్స్ ద్వారా యానిమేటర్లు ప్రజలకు మరింత వేగంగా సేవలు అందించనున్నారు. డీఆర్‌డీఏ (జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ) ఆధ్వర్యంలో యానిమేటర్లు పొదుపు సంఘాలకు అండగా ఉంటున్నారు. సంఘాల పని తీరు పర్యవేక్షించడం, బుక్ కీపింగ్, బ్యాంకు లింకేజీ, రుణాలు ఇప్పించడం, ప్రభుత్వ రాయితీలు, వడ్డీ లేని రుణాలు, కొత్త సంఘాలను ఏర్పాటు చేయడం, డబ్బులు-మన లెక్కలు అనే యాప్‌కు సంబంధించిన సేవలను యానిమేటర్లు అందిస్తున్నారు. వీరు విధినిర్వహణలో భాగంగా కొన్ని యాప్స్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. అయితే వీరికి గతంలో ఇచ్చిన మొబైల్స్, ట్యాబ్స్ పనిచేయకపోవడంతో.. సొంత మొబైల్స్ వాడుతున్నారు. కొంత మంది ఫోన్లు మొరాయించడంతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో తమకు మొబైల్స్ ఇవ్వాలని యానిమేటర్లు ప్రభుత్వాన్ని కోరారు. వారిని వినతి పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మొబైల్స్ అందించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 27 వేల 500 మంది యానిమేటర్లు.. 5 వేల మంది కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు మొబైల్స్ అందించనున్నారు. ఈ మొబైల్స్ అందిస్తే సేవల్ని మరింత వేగవంతం చేస్తామని యానిమేటర్లు చెబుతున్నారుఏపీ ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు కూడా మొబైల్స్ అందించిన సంగతి తెలిసిందే. వారికి ఒక్కొక్కరికి రూ. 12,500 విలువైన ఫోన్లను అందించడం కోసం ప్రభుత్వం రూ. 74 కోట్లు ఖర్చు చేసింది. అంగన్‌వాడీలలో లబ్ధిదారుల వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం వారందరికి మొబైల్స్ అందించింది. మొత్తం మీద అంగన్‌వాడీలకు మొబైల్ కష్టాలు తీరిపోగా.. ఇటు త్వరలోనే యానిమేటర్లకు కూడా కొత్త 5జీ మొబైల్స్ అందజేయనున్నారు.

# కోదాడలోని షాపులకు రెడ్ లైన్ విధించిన ఎస్సై అంజిరెడ్డి

సూర్యాపేట ఏప్రిల్ 2,

కోదాడ ఎస్సై అంజిరెడ్డి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు కానిస్టేబుల్ అందరు కలిసి రోడ్డు మీద ఉన్న ట్రాఫిక్కు విరుద్ధంగా ఉన్న షాపులను రోడ్ల మీదకి రాకుండా వాళ్ళ స్థలాలలో వాళ్ళు ఉండేటట్టుగా ఒక రెడ్ లైన్ ను కలర్ పెయింట్ తో గీసారు. పూల షాపులలో ఓనర్లకి వ్యాపారస్తులకి ట్రాఫిక్ ఇబ్బందులు కలవకుండా పార్కింగ్ ప్లేస్ ను ఉంచి ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉండ వద్దని వ్యాపారస్తులకు సూచనలు సలహాలు ఇచ్చారు. పార్కింగ్ ప్లేస్ ను ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూపించారు. నిబంధనలను అనుసరించి ట్రాఫిక్ నిబంధనలను విరుద్ధంగా ఉంటే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

# తెగేదాక లాగుతున్న దువ్వాడ



శ్రీకాకుళం, ఏప్రిల్ 2,

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మరో అసమ్మతి గళం సోషల్ మీడియా వేదికగా బయటకు వచ్చింది. వ్యక్తిగత వివాదాలతో పార్టీకి దూరం అయిన దువ్వాడ శ్రీనివాస్ ఇటీవలనే జగన్మోహన్ రెడ్డిని కలిశారు. త్వరలో వచ్చి కలుస్తానని చెప్పారు. మీరు ఎలా చెబితే అలా నడుచుకుంటానని కూడా అన్నారు. దీంతో దువ్వాడ శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి రీఎంట్రీ ఇస్తారని ఆయన అభిమానులు తెగ హడావిడి చేశారు. కానీ ఇటీవల జరిగిన పరిణామాలతో దువ్వాడ శ్రీనివాస్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. వైసీపీలో ఆయన రీఎంట్రీ పై అనేక రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆయన వైసీపీలో చేరడం దాదాపు అసాధ్యం అని కూడా తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ఆయన వైసీపీలోకి తెచ్చుకునే ఛాన్స్ కనిపించడం లేదు శ్రీకాకుళం జిల్లాలో..ఇటీవల ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూలపేట పోర్టు సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా శ్రేణులంతా హాజరయ్యాయి. అయితే దీనిపై దువ్వాడ ఇది ఎంత అధర్మం అంటూ పోస్ట్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాన్ని పొలిటికల్ డ్రామాగా అభివర్ణించారు. పోర్టు లోపలికి 40 మందికి అనుమతి ఉంటే ధర్మాన ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. అధర్మంగా పూర్తికి పది మీటర్ల దూరంలో టెంట్లు వేసుకుని మాట్లాడి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. కోర్టుకు వంద మీటర్ల రోడ్డు కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాల కోసం అసలు ప్రస్తావించలేదని.. నిర్వాసితులకు తీవ్ర నిరాశ మిగిల్చారు అంటూ వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసిపి కార్యక్రమాన్ని దువ్వాడ శ్రీనివాస్ వ్యతిరేకించడం చూస్తుంటే మాత్రం ఆయన రీ యంట్రి విషయం తేలిపోయినట్లు అయింది.అధినేత జగన్మోహన్ రెడ్డి పట్ల వీర విధేయత ప్రదర్శిస్తూ వస్తున్నారు దువ్వాడ శ్రీనివాస్. కానీ జిల్లాలో ధర్మాన సోదరులను వ్యతిరేకిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు ఏకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని డ్రామా తో అభివర్ణించడంతో దువ్వాడ శ్రీనివాస్ కు దారులు మూసుకుపోయినట్టే. దువ్వాడ విషయంలో జిల్లాలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలంతా ఒకే మాటతో ఉన్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత వివాదాలతో పార్టీని ఇబ్బందుల్లో పెట్టిన దువ్వాడను మరోసారి పార్టీలోకి తీసుకోవద్దని జగన్మోహన్ రెడ్డికి తేల్చి చెప్పినట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పోర్టు సందర్శన సక్సెస్ అయ్యిందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. కానీ దువ్వాడ శ్రీనివాస్ మాత్రం అదే కార్యక్రమం పై విమర్శలు చేయడంపై వైసీపీ నాయకత్వం కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు డోర్స్ క్లోజ్ అయినట్టే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి దువ్వాడ శ్రీనివాస్ కు. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# పోలవరానికి నిధులు...

ఏలూరు, ఏప్రిల్ 2

ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీ జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టుకు రూ.1301 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులు పోలవరం ప్రాజెక్టు అకౌంట్లోకి నేరుగా జమ అవుతాయని జలవనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. ఏపీ విషయంలో కేంద్రం ఉదారంగా వ్యవహరిస్తోంది. మూడోసారి ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత వార్షిక బడ్జెట్లో అమరావతి రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించింది. గతంలో రూ.1508 కోట్లు విడుదల చేయగా.. తాజాగా మరోసారి కేంద్రం అడ్వాన్సుడ్ నిధులు కేటాయించింది. మొత్తానికి ఈ 22 నెలల్లో పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రూ.2809కోట్లు అందినట్లు అయింది. మరోవైపు ఈనెల 2న పోలవరం పర్యటనకు వెళ్తున్నారు గవర్నర్ అబ్దుల్ నజీర్. ఎప్పటికప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు పనులను సమీక్షిస్తూ వచ్చారు. పోలవరం పై కేంద్రానికి నివేదికలు ఇస్తూనే ఉన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ నిధులను కేటాయించింది. అయితే గత ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల మేరకు నిధులు దాదాపుగా వచ్చేశాయి.కేంద్ర ప్రభుత్వం గతంలో రూ.1508 కోట్లు మంజూరు చేయగా అందులో రూ.600 కోట్లు ప్రాజెక్టు పనుల కోసం కేటాయించింది. మరో రూ.300 కోట్లు పునరావాసం, భూ సేకరణ కోసం ఖర్చు చేశారు. ఇటీవల కేంద్ర జలశక్తి అధికారులు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చారు. ఆ సమయంలో ఏపీ అధికారులు నీతుల విషయాన్ని ప్రస్తావించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసినట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు కోసం సింగిల్ నోడల్ అకౌంట్ కు నిధులను విడుదల చేయడం ఇదే చివరిసారి. ఇకపై స్పర్శ విధానంలో నిధులను విడుదల



చేయనున్నారుసకాలంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తిచేసి జాతికి అందించాలన్న లక్ష్యంతో ఉంది ఏపీ ప్రభుత్వం. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో శరవేగంగా పనులు జరిపిస్తోంది. గత అనుభవాల దృష్ట్యా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని చూస్తోంది. అయితే మొన్నటి బడ్జెట్ సెషన్స్ లో సైతం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పోలవరం ప్రాజెక్టు ప్రత్యేక ప్రస్తావన తీసుకొచ్చారు. ఆ ప్రాజెక్టుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అందుకు తగ్గట్టుగానే ఇప్పుడు భారీగా నిధులు కేటాయించారు. ఇది శుభ పరిణామం కూడా..

# 50 రోజులు జైల్లో, 25 రోజులు హోటల్‌లో..

## ఇరాన్ నుంచి క్షేమంగా స్వదేశానికి 8 మంది భారతీయులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2,

అమెరికా-ఇజ్రాయెల్ దాడికి ముందు రోజు ఇరాన్ జైలు నుంచి విడుదలైన 10 మంది భారతీయ నావికులు.. యుద్ధ భూమిలో చిక్కుకున్నారు. వారు బయలుదేరాల్సిన రోజనే యుద్ధం మొదలైంది. దీంతో తాము బసచేసిన హోటల్‌లోనే ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని గడిపారు. బాంబులు, క్షిపణులు మోత మధ్య గడిపిన భారతీయులు.. చివరకు అర్మేనియా సరిహద్దులకు వచ్చి.. రెండు రోజుల కిందట భారత్‌కు చేరుకున్నారు. వారు తమకు ఎదురైన భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు.గతేడాది డిసెంబరులో అక్రమంగా చమురు తరలిస్తున్నారనే ఆరోపణలతో భారతీయ సిబ్బంది ఉన్న దుబాయ్ ఆయిల్ ట్యాంకర్ ఇరాన్ నౌకాదళం స్వాధీనం చేసుకుంది. అందులోని 10 మంది భారతీయ సిబ్బందిని అదుపులోకి తీసుకుని, మిగతావారిని నౌకలో ఉంచింది. వీరు జైల్లో 50 రోజులు ఉండి ఫిబ్రవరి 27న విడుదలయ్యారు. ఆ మర్నాడు స్వదేశానికి వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకోగా.. అదే రోజు ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్‌లు సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించడంతో ప్లాన్ మొత్తం అడ్డం తిరిగింది. ఇరాన్ నుంచి బయటపడే మార్గం లేకపోవడంతో 25 రోజుల పాటు హోటల్‌లో ఉండి.. చివరకు క్షేమంగా 8 మంది సోమవారం స్వదేశానికి చేరుకున్నారు.మీరట్‌కు చెందిన విజయ్ కుమార్, ఘజియాబాద్‌కు చెందిన కేతన్ మెహతా అనే ఇంజినీర్లు ఇందులో ఉన్నారు. తాము జైలు నుంచి విడుదలైన తర్వాత ఓ హోటల్‌లో దిగామని, యుద్ధం ఇంత తీవ్రమవుతుందని అనుకోలేదని మెహతా అన్నారు. "మేము జైలు నుంచి బయటకు వచ్చి ఒక హోటల్‌లో బస చేసినప్పుడు, యుద్ధం రాబోతోందని మాకు ఏమాత్రం తెలియదు. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్‌లు మరుసటి రోజే యుద్ధం మొదలుపెట్టాయి. మేము పూర్తిగా నిశ్చేష్టులయ్యాం.. అన్నీ మూతపడ్డాయి-విమానాశ్రయం కూడా మూసేశారు" అని అన్నారు. అమెరికా- ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకున్న ఇరాన్ నావికాదళ ప్రధాన స్థావరం బందర్ అబ్బాస్ పట్టణానికి తాను బసచేసిన హోటల్ కేవలం 600-700 మీటర్ల దూరంలో ఉందని చెప్పాడు.'మేము రాయబార కార్యాలయాన్ని సంప్రదించడంతో పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో హోటల్ నుంచి బయటకు అడుగు పెట్టవద్దని మాకు సూచించారు. రోజురోజుకూ, మేము బాంబులు, క్షిపణుల శబ్దాలు ఎక్కువయ్యాయి.. మేము కిటికీలు తెరిచి చూస్తే మా కళ్ల ముందే క్షిపణులు వర్షంలా కురిసేవి.. రోజుకు 100 నుంచి 200 వరకు బాంబు పడేవి.. బందర్ అబ్బాస్ నుంచి 1,800 కిలోమీటర్ల దూరంలోని అర్మేనియా సరిహద్దుకు బస్సులో 18 నుంచి 19 గంటలు ప్రయాణించి చేరుకున్నాం.. ఈ సమయంలో బాంబుల మోత మోగుతూనే ఉంది.. " అని తెలిపాడు. భారత రాయబార కార్యాలయం అధికారులు తమతో నిరంతరం సంప్రదిస్తూనే ఉన్నారని మెహతా అన్నాడు.దుబాయ్ కంపెనీ ప్రైమ్ ట్యాంకర్స్ ఎల్ఎల్సీ ఆధ్వర్యంలోని ఎంటీ వలియంట్ రోర్ ఆయిల్ ట్యాంకర్‌ను అంతర్జాతీయ జలాల్లో అక్రమంగా చమురు తరలిస్తున్నారని ఆరోపిస్తూ డిసెంబరు 8న ఇరాన్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కానీ, ఈ ఆరోపణలను సదరు కంపెనీ తోసిపుచ్చింది. నౌకలోని క్రూ సిబ్బంది పది మందిని బందర్ అబ్బాస్ జైలుకు తరలించిన 10 మందిని కాన్సులర్ పద్ధతిలో కలిసేందుకు తమకు అనుమతి లభించిందని విదేశాంగ శాఖ తెలిపింది. నౌకలో మొత్తం 18 మంది సిబ్బంది ఉండగా.. వీరిలో 16 మంది భారతీయులు, ఒకరు శ్రీలంక, బంగ్లాదేశ్‌కు చెందిన పౌరులు

# రాజ్యాంగేతర శక్తిగా ఐఏఎస్...

హైదరాబాద్, ఏప్రిల్ 2

సాధారణంగా మనం రాజకీయ నాయకులను అత్యంత శక్తివంతులైన వారిగా భావిస్తుంటాం.. వారు తలచుకుంటే ఏదైనా చేయగలరని అనుకుంటాం. కానీ రాజకీయ నాయకులను మించిపోతున్నారు నేటి కాలంలో అధికారులు. ముఖ్యంగా కొంతమంది బ్యూరో క్రాట్ లు సమాంతర వ్యవస్థను నడిపిస్తున్నారు. గతంలో ఇలా ఉండేది కాదు. ఇప్పుడు రాజకీయ నాయకులకు సంపాదన మీద విపరీతమైన యావ పుట్టింది కాబట్టి.. అక్రమ అర్జనకు అధికారుల అండ కావాలి కాబట్టి.. అటువంటి అధికారులు తమకు తాముగా స్వీయ శక్తిని పెంచుకొని వ్యవస్థలకు మించి ఎదుగుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఓ మంత్రి కుటుంబ సభ్యులు హైదరాబాద్ నగర శివారులో ఓ గ్రామంలో భూముల కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. ఆ భూములను ఇవ్వకపోతే వారిని అంతం చేస్తారని బెదిరించినట్టు వార్తలు వినిపించాయి. వారికి ప్రతిపక్ష పార్టీ అండగా నిలిచింది. వారు ఇచ్చిన ఆధారాలను విలేకరుల ఎదుట ప్రదర్శించింది. ఆ మంత్రి కుమారుడు.. బంధువులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.. ఈ నేపథ్యంలో ఆ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకుడు ఓ ఐఏఎస్ అధికారి గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఆ అధికారి మంత్రి కుటుంబ సభ్యులతో మిలాఖత్ అయ్యారని.. ఆయన అండదండలతోనే మంత్రి కుటుంబ సభ్యులు రెచ్చిపోతున్నారని ఆ ప్రతిపక్ష నాయకుడు ఆరోపించారు.. ఆ అధికారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆ అధికారి పేరును పదేపదే ప్రస్తావించిన నేపథ్యంలో.. ఆయన గురించి విస్తృతంగా చర్చ జరుగుతుంది. ఇప్పటి అధికార పార్టీలోనే కాదు.. గత అధికార పార్టీలోనూ ఆ సీనియర్ ఐఏఎస్ అధికారి ముఖ్య భూమిక పోషించారు. నాడు ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులో ఆ ఐఏఎస్ అధికారి తనకు అనుకూలంగా నిబంధనలు మార్చారు. భూములను మొత్తం నచ్చిన వాళ్లకు కట్టబెట్టారు. ఏళ్ల తరబడి ఆయన అదే పోస్టులో ఉన్నారు.. ఒక సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసుకొని.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం మాత్రమే కాదు.. సొంత ఆస్తులను విపరీతంగా పెంచుకున్నారు.. అప్పట్లో ఓ రాజకీయ పార్టీకి ఆ అధికారి భారీగా విరాళం కూడా ఇచ్చినట్టు వార్తలు వచ్చాయి.నాడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ అధికారి రెవెన్యూ విభాగంలో కింగ్ పిన్ మాదిరిగా వ్యవహరించాడు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయన అదే శాఖలో కొనసాగుతున్నాడు. అంతేకాదు అంతకుమించి అనే స్థాయిలో దోపిడికి పాల్పడుతున్నాడు. సదరు అధికారి గురించి ఇటీవల ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన కీలక నాయకుడు చేసిన ఆరోపణలు నూటికి నూరు శాతం నిజం. కాకపోతే, ఆ ప్రతిపక్ష నాయకుడు తెలంగాణ ప్రభుత్వంలో షాడో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా..ఆ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. నాడు ఆ అధికారితో సదరు కీలక ప్రతిపక్ష నాయకుడు చెట్టాపట్టాలు వేసుకొని తిరిగాడు. దీనినిబట్టి అధికారం ఉన్నప్పుడు ఒక విధంగా.. అధికారం లేనప్పుడు మరొక విధంగా మాట్లాడటం రాజకీయ నాయకులకు పరిపాటిగా మారిందనే సందర్భాన్ని మనం ఇక్కడ గుర్తు చేసుకోవాలి.

# గిరిజనులకు తప్పని డోలి కష్టాలు

అల్లూరి, ఏప్రిల్ 2

ఏజెన్సీ గిరిజనులకు డోలి కష్టాలు తప్పడంలేదు. అల్లూరి జిల్లా డుంబ్రిగూడ మండలం డొక్రిపాడులో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పురిటి నొప్పులతో బాధపడుతున్న భార్యను రోడ్డు సౌకర్యం లేక భర్త, కుటుంబ సభ్యులు కలిసి 5 కిలోమీటర్ల మేర డోలిలో మోసుకెళ్లారు. రోడ్డు సౌకర్యం లేక కష్టాలు తప్పడం లేదని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అయోమయంలో వైసీపీ.. చిక్కుల్లో జగన్!

గుంటూరు, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత సున్నితమైన, కీలకమైన అమరావతి విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యూహాత్మక తప్పిదం చేసిందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. 2019-24 మధ్య మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి, ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకున్న తర్వాత కూడా ఆ పార్టీ తన పంథాను మార్చుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. తాజాగా లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే ఏపీ పునర్విభజన సవరణ బిల్లు-2026 ఆమోదం పొందిన వేళ.. జగన్ మోహన్ రెడ్డి తెరపైకి తెచ్చిన మావిగన్ అనే కొత్త ప్రతిపాదన ఆ పార్టీని మరింత రాజకీయ రక్షణలో పడేసింది.మచిలీపట్నం, విజయవాడ, గుంటూరులను కలిపి మావిగన్ అనే గ్రోత్ కారిడార్‌ను రాజధానిగా జగన్ ప్రతిపాదించడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. అయితే, పార్లమెంట్ సాక్షిగా అమరావతికి శాసనపరమైన గుర్తింపు దక్కిన ఈ తరుణంలో ఇలాంటి ప్రతిపాదనలు చేయడం చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం లాంటిదేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అమరావతి ఇప్పుడు కేవలం ఒక రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మాత్రమే కాదు, అది పార్లమెంట్ ఆమోదించిన చట్టం. జగన్ భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా తన వ్యక్తిగత కార్యాలయాలను ఎక్కడైనా పెట్టుకోవచ్చు కానీ, రాజధానిని తరలించడం అనేది ఇప్పుడు అసాధ్యమైన ప్రక్రియగా మారింది.రాజధాని విషయంలో వైసీపీ అనుసరిస్తున్న దోబూచులాట ఆ పార్టీ క్యాడర్‌ను కూడా గందరగోళానికి గురిచేస్తోంది. ఒకవైపు అమరావతికి తాము వ్యతిరేకం కాదని చెబుతూనే, మరోవైపు పార్లమెంట్‌లో బిల్లును వ్యతిరేకించి వాకౌట్ చేయడం ద్వారా తమ ద్వంద్వ వైఖరిని బయటపెట్టుకున్నారు. ఈ సమయంలో అమరావతికి సంపూర్ణ మద్దతు ప్రకటించి, కేవలం అక్కడ జరుగుతున్నట్లుగా తాము భావిస్తున్న అవినీతి పై మాత్రమే పోరాటం చేసి ఉంటే వైసీపీకి రాజకీయంగా మైలేజీ దక్కేది. కానీ, ఇప్పుడు మావిగన్ వంటి కొత్త పేర్లతో గందరగోళం సృష్టించడం వల్ల ప్రజల్లో ఆ పార్టీ విశ్వసనీయత మరింత దెబ్బతినే ప్రమాదం


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్
website : www.scr.indianrailways.gov.in

**No.Dy.CEE-GS-BZA-39-2025-26 Dt. 01.04.2026** PUB/012

భారత రాష్ట్రపతి తరపున, విజయవాడ, దక్షిణ మధ్య రైల్వే, గతి శక్తి ముఖ్య ప్రాజెక్ట్ మేనేజర్, ఓపెన్ టెండర్/సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో క్రింది పనుల కోసం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు:

క్ర. సం. 1, టెండర్ సం. BZA-GSU-Elec-39-2025-26 Dt.16.03.2026, పని వివరణ: BZA విభజన - శక్తి ఏర్పాటుకు సరఫరా ఏర్పాట్లు సరుకు రవాణా రైలు అభివృద్ధి CC రేక్ కోసం పరీక్షా సౌకర్యాలు బిట్రగుంట వద్ద నిర్వహణ (BTTR). టెండర్ విలువ (రూ): 70,86,461.33, EMD (రూ): 1,41,700.00, పూర్తి చేసే కాలం: 09 నెలలు, టెండర్ ఫారం ఖర్చు (రూ): ఏమీ లేదు, ముగింపు తేదీ & సమయం: 13.04.2026 @ 15.00 గంటలు

1. బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కోసం, దయచేసి https://ireps.gov.in వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వండి.
2. ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ చెల్లింపును IREPSలో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న నెట్ బ్యాంకింగ్/పేమెంట్ గేట్‌వే సౌకర్యాల ద్వారా మాత్రమే చెల్లించాలి (లేదా) బిడ్ సెక్యూరిటీ కొరకు బ్యాంక్ గ్యారెంటీని FA&CAO/Con/S.C.రైల్వే, సికింద్రాబాద్ వారి పేరిట మాన్యువల్‌గా సమర్పించవచ్చు.
3. టెండర్ ముగియడానికి పదిహేను రోజుల ముందు ఉండే టెండర్ సమర్పణ/బిడ్డింగ్ కాలంలో టెండరర్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు.
4. టెండర్ సమర్పణ/బిడ్డింగ్ కాలం ప్రారంభమయ్యే తేదీ వరకు, టెండర్దారులు ఏవైనా సవరణల కోసం (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడతాయి) గమనిస్తూ ఉండాలి.

**చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతి శక్తి, విజయవాడ**

**Tender Notice No. LGD/L/01/2026-27/OT, Dt. 02.04.2026** PUB/014

భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న డిప్యూటీ సీఈఈ/ఎల్‌జీడీఎస్, టెండర్ నెం. ఎల్‌జీడీ/ఎల్/01/2026-27/ఓటీ టెండర్-ఈ కి గాను ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. చివరి తేదీ 30.04.2026, సాయంత్రం 5:00 గంటలు. బిడ్డర్లు తమ అసలు / సవరించిన బిడ్‌లను చివరి తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించ బడవు, మరియు స్వీకరించబడిన అటువంటి ఏ మాన్యువల్ ఆఫర్ అయినా విస్మరించబడుతుంది.

ఈ టెండర్‌కు సంబంధించి కాంట్రాక్టర్లు ఎర్నెస్ట్ మనీ (బిడ్ సెక్యూరిటీ) చెల్లింపులను ఈ-పేమెంట్ గేట్‌వే ద్వారా నగదు రూపంలో గానీ, భారతదేశంలోని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు నుండి బ్యాంక్ గ్యారెంటీ బాండ్ రూపంలో గానీ, లేదా టెండర్ పత్రాలలో పేర్కొన్న విధంగా గానీ చేయవచ్చు. బ్యాంక్ గ్యారెంటీ బాండ్ అనెక్సర్-ఎXూ ప్రకారం ఉండాలి మరియు బిడ్ చెల్లుబాటు కాలం ముగిసిన తర్వాత 60 రోజుల పాటు చెల్లుబాటులో ఉండాలి. బిడ్ల సమర్పణ గడువు ముగిసిన 5 పనిదినాలలోపు, టెండర్ పత్రంలో సూచించిన విధంగా నామినేట్ చేయబడిన అధికారికి ఒరిజినల్ బ్యాంక్ గ్యారెంటీని వ్యక్తిగతంగా అందజేయాలి. ఈ-టెండరింగ్ పోర్టల్ (IREPS)లో బిడ్‌తో పాటు బ్యాంక్ గ్యారెంటీ యొక్క స్కాన్ చేసిన కాపీని సమర్పించకపోవడం మరియు/లేదా నిర్దేశిత కాలంలోపు ఒరిజినల్ బ్యాంక్ గ్యారెంటీని సమర్పించకపోవడం వలన బిడ్ తక్షణమే తిరస్కరించబడుతుంది.

క్ర. సం. 1, టెండర్ సం.: LGD/L/01/2026-27/OT, పని వివరణ: పవర్ కార్లలో స్టార్టింగ్ బ్యాటరీ కోసం ఐసోలేషన్ స్విచ్‌ను మార్చడం, సుమారు విలువ (రూ): 1,63,34,350.69 (ఒక కోటి అరవై మూడు లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల యాభై రూపాయల అరవై తొమ్మిది పైసలు మాత్రమే), బిడ్ సెక్యూరిటీ (రూ): 3,26,700.00, పూర్తి చేసే కాలపరిమితి: అంగీకార పత్రం జారీ చేసిన తేదీ నుండి 24 నెలలు, ముగింపు తేదీ: 30.04.2026, 15:00 గంటలు

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు స్థానం: డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లల్లాగూడ, సికింద్రాబాద్ - 500017

మరిన్ని టెండర్ షరతులు /వివరాల కోసం (టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి) మరియు టెండర్ పత్రాలు, సవరణలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి మా వెబ్‌సైట్ http://www.ireps.gov.in ని సందర్శించండి.

**డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/క్యారేజ్ వర్క్‌షాప్, లల్లాగూడ/సికింద్రాబాద్**

**Tender Notice No. ELS-KZJ-218, Date : 20.03.2026** PUB/015

అనుభవజ్ఞులైన కాంట్రాక్టర్ల నుండి ఈ క్రింది పనుల కొరకు ఈ-టెండర్లను కింద సంతకం చేసినవారు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.:-1, టెండర్ నం. & తేదీ: ELS-KZJ-218 తేది. 01.04.2026 పని వివరణ: ELS/KZJ వద్ద అండర్ ఫ్లోర్ పిట్ వీల్ లేత్ (NGUF-16) కొరకు 2 సంవత్సరాల కాలానికి సమగ్రం కాని వార్షిక నిర్వహణ ఒప్పందం, టెండర్ విలువ:- రూ. 46,76,539.27, EMD (బిడ్ సెక్యూరిటీ): రూ.93,500.00, టెండర్ ఫారం ఖర్చు (రూ.): ఏమీ లేదు, పూర్తి చేసే కాలం: 24 నెలలు, ముగింపు & ప్రారంభ తేదీ & సమయం: 22.04.2026, 15.00 గంటలు & 22.04.2026, 15.30 గంటలు

1). టెండర్ షరతులు/ ఇతర వివరాలు www.ireps.gov.in లోని IREPS వెబ్‌సైట్ యొక్క టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి.
2). కాబోయే టెండర్లదారులు అందరూ EMD (బిడ్ సెక్యూరిటీ)ని ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాలని కోరడమైనది. టెండర్ పత్రాన్ని IREPS వెబ్‌సైట్ www.ireps.gov.in ద్వారా సమర్పించాలి.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ఈఎల్ఎస్, కాజీపేట**

**Tender Notice No. 01/2026 Dt. 02.04.2026** PUB/016

**స్టోర్స్ వస్తువుల సరఫరా ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు**

కింది టెండర్లు ఆన్‌లైన్‌లో ఆహ్వానించబడ్డాయి టెండర్దారులు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి, తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవలసిందిగా కోరడమైనది. టెండర్ వివరణ, పరిమాణం (Qty), EMD, SD వివరాలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు. చేతితో సమర్పించిన ఆఫర్లు అంగీకరించబడవు. పోస్ట్ ద్వారా పంపిన ఆఫర్లు స్వీకరించబడవు. టెండర్ గడువు తేదీన మధ్యాహ్నం 2:30 గంటలకు టెండర్ల స్వీకరణ ముగుస్తుంది. "అన్ని స్వదేశీ ఆఫర్ల కోసం, www.ireps.gov.in లో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే EMD స్వీకరించబడుతుంది."

| టెండర్ నెం. | సంక్షిప్త వివరణ |
|---|---|
| 6026PT017 | R-260 వెల్డింగ్ భాగం సేకరణ |
| LW265018 | తేలికపాటి ట్రాక్ కొలిచే ట్రాలీ (LWTMT) RDSO NO.TM/SM/FRS/013 |
| 29265004 | థర్మల్ యొక్క సరఫరా మరియు సంస్థాపన |
| 56265137 | 6 క్వాడ్ కేబుల్ 1.4mm వ్యాసం గల రాగి కండక్టర్ |
| 60265228 | వివిధ రకాల స్ట్రెచర్ బార్ల సేకరణ |
| 6026PT015 | HVN లైనర్ సేకరణ RDSO డ్రాయింగ్ నెం.T-3706 & RDSO డ్రాయింగ్ నెం-T-8751 |
| 43265001 | CMS కియోస్కల సరఫరా, సంస్థాపన మరియు ప్రారంభించడం వీటిని కలిగి ఉంటుంది |
| LT255299A | AMF కంట్రోల్ ప్యానెల్‌తో కూడిన 500 KVA డీజిల్ జనరేటర్ యొక్క సరఫరా, సంస్థాపన మరియు ప్రారంభించడం |

**గమనిక:- టెండర్ల గడువు తేదీలు తెరవడం** క్ర. సం. 01, తేది. 21.04.2026, క్ర.సం. 02, తేది. 22.04.2026, క్ర.సం. 03, తేది. 27.04.2026, క్ర.సం. 04, తేదీ 01.05.2026, క్ర. సం. 05 & 06 తేదీ 04.05.2026 నాడు, క్ర.సం. 07, తేదీ 06.05.2026, క్ర.సం. 08, తేదీ 08.05.2026
పైన పేర్కొన్న టెండర్లతో పాటు, రూ. 50 లక్షలకు పైబడిన విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కోసం, దయచేసి పైన పేర్కొన్న రైల్వే వెబ్‌సైట్‌ను సందర్శించండి.

**ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, సికింద్రాబాద్**

A 013

మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి,
https://www.ireps.gov.in
లేదా
www.scr.indianrailways.gov.in
వెబ్‌సైట్‌ను సందర్శించండి

# బెంగాల్ లో కాంగ్రెస్ ఒంటరి పోరు

కోల్ కత్తా, ఏప్రిల్ 2

పశ్చిమ బెంగాల్ రాజకీయ ముఖచిత్రం ఎన్నికల వేళ మరింత ఆసక్తికరంగా మారుతోంది. త్వరలో జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో జాతీయ పార్టీ కాంగ్రెస్ ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. అధికార తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీల మధ్య ప్రధానంగా పోరు నెలకొన్న ఈ రాష్ట్రంలో.. మొత్తం 294 అసెంబ్లీ స్థానాల్లో ఏ పార్టీతోనూ పొత్తు లేకుండా సొంతంగా అభ్యర్థులను బరిలోకి దించాలని కాంగ్రెస్ అధిష్ఠానం అధికారికంగా తీర్మానించింది. అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహాల ఖరారుపై ఢిల్లీలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సుదీర్ఘంగా సమావేశమైంది. ఈ అత్యున్నత స్థాయి భేటీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ సహా పలువురు ముఖ్య సీనియర్ నాయకులు పాల్గొన్నారు. బెంగాల్‌లోనిక్షేత్రస్థాయి పరిస్థితులు, అభ్యర్థుల బలాబలాలు, గెలుపు అవకాశాలపై నాయకులు కూలంకషంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ తాజా నిర్ణయంతో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఒంటరిగా పోటీ చేయాలన్న నిర్ణయానికి ఆశావహుల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఏఐసీసీ పశ్చిమ బెంగాల్ ఇన్‌ఛార్జి గులాం అహ్మద్ మీర్ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. "మా పార్టీ రాష్ట్రంలోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాల్లోనూ పూర్తి స్థాయిలో పోటీ చేస్తుంది. ఎన్నికల బరిలో నిలిచేందుకు పార్టీ శ్రేణుల నుంచి ఏకంగా 2,500 మంది ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. సీఈసీ సమావేశంలో ఈ దరఖాస్తులన్నింటిపైనా లోతుగా సమీక్షించాం. త్వరలోనే తుది జాబితాను ప్రకటిస్తాం" అని స్పష్టం చేశారు.

అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలతో కలిసి కూటమిగా ఏర్పడి పోటీ చేసిన కాంగ్రెస్.. ఈసారి స్వతంత్రంగా అదృష్టాన్ని పరీక్షించుకోనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. సగటున ఒక్కో నియోజకవర్గానికి 8 నుంచి 9 మంది నాయకులు పోటీ పడుతుండటం పార్టీ కేడర్‌లో పెరుగుతున్న ఉత్సాహానికి అద్దం పడుతోంది. దశాబ్దాలుగా బెంగాల్‌లో కోల్పోయిన తమ పాత ఓటు బ్యాంకును తిరిగి సొంతం చేసుకోవడంతో పాటు, రాష్ట్రంలో పార్టీ పునాదులను స్వతంత్రంగా బలోపేతం చేసుకోవడానికే కాంగ్రెస్ ఈ వ్యూహాత్మక అడుగు వేసినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక కొలిక్కి రావడంతో కాంగ్రెస్ ప్రచార పర్వం ఇక ఊపందుకోనుంది.

# 35 ఏళ్ల తర్వాత అప్పుడు జయలలిత .. ఇప్పుడు విజయ్





చెన్నై, ఏప్రిల్ 2,

తమిళనాడు అసెంబ్లీలో దళపతి విజయ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఒంటరిగానే పోటీచేస్తున్న తమిళగ వెట్రి కళగం ఏ మేరకు ప్రభావం చూపుతుందో మే 4న తేలిపోనుంది. ఈ ఎన్నికల్లో విజయ్ రెండు చోట్ల నుంచి బరిలో దిగారు. 35 ఏళ్ల తర్వాత ఇలా ఒకే అభ్యర్థి తమిళనాడు ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయడం గమనార్హం. గతంలో అన్నాడీఎంకే అధినేత్రి దివంగత జయలలిత మాత్రమే రెండు చోట్ల పోటీచేసి గెలిచారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే చీఫ్, దళపతి విజయ్ ఒంటరిగా దిగి సాహసం చేస్తున్నారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ శాసనసభ స్థానాల నుంచి ఆయన బరిలోకి దిగుతున్నారు. తొలి అడుగులో రాజకీయ స్థిరత్వం కోసం వ్యూహాత్మకంగా విజయ్ అడుగులు వేస్తున్నారు. భారీగా ఉన్న అభిమానగణం ఆయనకు ఓటు బ్యాంకుగా మారతారా? అనే సందేహం అందరిలోనూ ఉంది. అందుకే ఒకచోట ఓడిపోయినా మరోచోట గెలుపు సాధ్యమనే ధీమాతోనే రెండు స్థానాలను ఎంచుకున్నట్టు తెలుస్తోంది. తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత తర్వాత రెండు స్థానాల నుంచి బరిలోకి దిగుతున్న నేతగా విజయ్ గుర్తింపు పొందారు. తమిళనాడు అసెంబ్లీకి మొత్తం 234 స్థానాలకు ఏప్రిల్ 23న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడిస్తారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం.. ఒక అభ్యర్థి ఒకేసారి రెండు స్థానాల నుంచి పోటీ చేయొచ్చు. ఆ రెండు చోట్లా గెలిస్తే ఏదో ఒక దానికి మాత్రం రాజీనామా చేయాలి. 1991 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బర్గూర్, కాంగేయం నుంచి పోటీచేసిన జయలలిత .. రెండింటిలోనూ విజయం సాధించారు. దీంతో కాంగేయం సీటును వదులుకుని బర్గూర్ ఎమ్మెల్యేగా అమ్మ కొనసాగారు. సరిగ్గా మూడున్నర దశాబ్దాల తర్వాత రెండు అసెంబ్లీ స్థానాల నుంచి విజయ్ బరిలోకి దిగుతుండటం గమనార్హం. ఈ ఎన్నికల్లో తనకు, అధికార డీఎంకే మధ్యనే పోటీ జరుగుతుందని విజయ్ ప్రకటించారు. ఇక, అన్ని రాజకీయ పార్టీల మాదిరిగానే టీవీకే సైతం ప్రజాకర్షక హామీలను ప్రకటించింది. 2001 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాప్రాతినిధ్య చట్టం నిబంధనలను ఉల్లంఘించేలా ఏకంగా నాలుగు చోట్ల జయలలిత నామినేషన్ దాఖలు చేశారు. కృష్ణగిరి, భువనగిరి, ఆండిపట్టి, పుదుకోట్టై నుంచి పోటీకి సిద్ధమయ్యారు. కానీ, టాన్సీ భూముల కేసులో ఆమె దోషిగా నిర్ధారణ అయి శిక్ష ఖరారు కావడంతో నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అయితే, 2006 ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి డీఎండీకే అధ్యక్షుడు, కెప్టెన్ విజయకాంత్ పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన కేవలం విరుదునగర్ నుంచి మాత్రమే పోటీచేసి విజయాన్ని అందుకున్నారు.

# డిగ్రీ కాలేజీల అడ్డగోలు దందా

హైదరాబాద్, ఏప్రిల్ 2,

హైదరాబాద్‌లో కొత్త డిగ్రీ కాలేజీల ఏర్పాటు అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కనీస నిబంధనలు పాటించకుండా, ఏ ఒక్క యూనివర్సిటీ అనుబంధ గుర్తింపు లేకుండానే నగరంలో 11 బ్రాంచ్‌లు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో ఏదైనా కొత్త కాలేజీని ఏర్పాటు చేయాలంటే గుర్తింపు పొందిన వర్సిటీ అనుబంధ గుర్తింపు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అనుమతి తప్పనిసరిగా ఉండాలి. కానీ ముందస్తు అనుమతులు, కనీసం వర్సిటీల అనుబంధ గుర్తింపు(అఫిలియేషన్) లేకుండానే కొన్ని విద్యాసంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించడం ఏంటనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొత్త డిగ్రీ కాలేజీలకు సంబంధించి ఒక ప్రముఖ కాలేజీ పేరుతో హైదరాబాద్‌లోని మణికొండ, కూకట్ పల్లి, సనత్ నగర్, సంతోష్ నగర్, మియాపూర్, నారాయణగూడ, సికింద్రాబాద్, దిల్‌సుఖ్ నగర్, బోయిన్ పల్లి, హబ్సిగూడ, లింగంపల్లిలలో బ్రాంచీలను ఏర్పాటుచేయబోతున్నట్టు తెలిసింది. కాగా, ఈ కాలేజీలు కొత్తగా ఏర్పాటు అవుతున్నవి కావని, కన్వర్షన్ కింద అడ్మిషన్లు చేపడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. కన్వర్షన్ చేసుకున్నా ప్రభుత్వం నుండి కన్వర్షన్ అనుమతి తీసుకున్నట్లు అధికారిక ప్రకటన లేకుండా ఎలా అడ్మిషన్ల ప్రక్రియ, ప్రచార కార్యక్రమాలు చేపడతారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో కొత్తగా ఏర్పాటవుతున్న ఈ కాలేజీలు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక ప్రజాప్రతినిధికి చెందినవిగా తెలుస్తోంది. హైదరాబాద్‌లోని కొన్ని ప్రైవేటు డిగ్రీల కాలేజీలను తీసుకుని తమ కాలేజీ పేరుతో నడిపించుకునేందుకు రంగం సిద్ధం చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే హోర్డింగులు, ప్రకటనలతో భారీ ఎత్తున అడ్మిషన్ల ప్రచారం చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఒక కాలేజీకి యూనివర్సిటీ అనుబంధ గుర్తింపు తప్పనిసరి అవసరం. కానీ అఫిలియేషన్ ప్రక్రియను పక్కనపెట్టి ముందస్తుగానే అడ్మిషన్లు చేపట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు అడ్మిషన్లు సైతం తీసుకుంటున్నట్లు సమాచారం. కాగా, ఈ కాలేజీ దోస్త్ పరిధిలో లేకుండా అడ్మిషన్లు చేపడుతున్నట్లు అధికారిక వర్గాల సమాచారం. నిబంధనలను పక్కన పెట్టి, ధనార్జనే ధ్యేయంగా, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులతో కాకుండా ఇష్టారీతిన ఫీజులు పెంచుకుంటూ అడ్మిషన్లు చేపట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా రాష్ట్రంలో ఏదైనా కొత్త డిగ్రీ కాలేజీ ప్రారంభించాలంటే ఉన్నత విద్యా మండలి అనుమతితో పాటు, స్థానిక యూనివర్సిటీ ఉస్మానియా లేదా జేఎన్టీయూ వంటి వాటి నుంచి అఫిలియేషన్ తప్పనిసరి. కానీ, ఈ కొత్త కాలేజీలకు ఇప్పటివరకు ఏ ఒక్క యూనివర్సిటీ నుంచి కూడా గుర్తింపు లేదని తెలుస్తోంది. అఫిలియేషన్ లేకుండానే కాలేజీలు లాంచ్ చేయబోతున్నారన్న సమాచారంతో ఇప్పటికే ఆయా కాలేజీలపై సీఎంవోకు, ఉన్నత విద్యామండలికి ఫిర్యాదులు అందినట్లు సమాచారం. యూనివర్సిటీ అఫలియేషన్లు లేకుండానే కాలేజీలో అడ్మిషన్లను జోరుగా నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై సీఎంఓ, ఉన్నతవిద్యామండలిలో చర్చ జరుగుతున్నట్లు సమాచారం. అనుమతి లేకుండా అడ్మిషన్లు చేపడితే విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, కాలేజీ యాజమాన్యాల తీరులో మార్పు రావడం లేదని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# రోజుకు 15 కోట్ల పౌల్ట్రీ వ్యాపారం నష్టం

హైదరాబాద్, ఏప్రిల్ 2

హైదరాబాద్ మహానగరంలో చికెన్ ప్రియులకు పెద్ద షాక్ తగిలింది. నగరంవ్యాప్తంగా వందలాది చికెన్ షాపులు స్వచ్ఛందంగా మూతపడటంతో మాంసం విక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయి. సాధారణ రోజుల్లోనూ కిటకిటలాడే చికెన్



సెంటర్లు వెలవెలబోవడానికి ప్రధాన కారణం రిటైల్ వ్యాపారులకు, హోల్‌సేల్ సరఫరాదారులకు మధ్య తలెత్తిన మార్జిన్ వివాదం . తమకు వస్తున్న లాభం నామమాత్రంగా ఉందని, పెరిగిన ఖర్చులకు అనుగుణంగా మార్జిన్ పెంచకపోతే వ్యాపారం చేయలేమని రిటైలర్లు సమ్మెకు దిగారు. ఈ వివాదానికి ప్రధాన కేంద్రం చికెన్ విక్రయాలపై వచ్చే కమిషన్. ప్రస్తుతం బాయిలర్ కంపెనీలు రిటైల్ షాపుల యజమానులకు కిలోకు కేవలం రూ. 5 నుండి రూ. 7 వరకు మాత్రమే మార్జిన్ ఇస్తున్నాయి. అయితే, గత కొన్నేళ్లుగా షాపుల అద్దెలు, కరెంట్ బిల్లులు, పనివారి జీతాలు, మున్సిపల్ పన్నులు భారీగా పెరిగాయని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం కిలోకు రూ. 15 నుండి రూ. 20 మార్జిన్ ఇస్తేనే తాము బతకగలమని, లేదంటే నష్టాల్లో కూరుకుపోతామని వారు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని గ్రేటర్ చికెన్ మర్చంట్స్ అసోసియేషన్ ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. బాయిలర్ చికెన్ కంపెనీలు సిండికేట్‌గా ఏర్పడి ధరలను నియంత్రిస్తున్నాయని, తక్కువ మార్జిన్‌తో చిన్న వ్యాపారుల పొట్ట కొడుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. చికెన్ ధరలు పెరిగినప్పుడల్లా వినియోగదారుల నుంచి విమర్శలు ఎదుర్కొనేది తామేనని, కానీ అసలైన లాభం మాత్రం పెద్ద కంపెనీలకే వెళ్తోందని రిటైలర్లు వాదిస్తున్నారు. ఈ మార్జిన్ పెంచే వరకు షాపులు తెరిచే ప్రసక్తే లేదని వారు భీష్మించుకుని కూర్చున్నారు. సమ్మె కారణంగా ఒక్క హైదరాబాద్‌లోనే రోజుకు సుమారు రూ. 10 కోట్ల నుండి రూ. 15 కోట్ల వరకు వ్యాపారం దెబ్బతింటుందని అంచనా. కేవలం మాంసం విక్రయాలే కాకుండా, చికెన్‌పై ఆధారపడిన హోటళ్లు, రెస్టారెంట్లు ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై కూడా ఈ ప్రభావం తీవ్రంగా పడింది. హోటల్ యజమానులు అధిక ధర చెల్లించి బయటి జిల్లాల నుండి చికెన్ తెప్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిఈ సమ్మె ఎంతకాలం కొనసాగుతుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న. కంపెనీ ప్రతినిధులు , రిటైలర్ల మధ్య చర్చలు జరుగుతున్నప్పటికీ, మార్జిన్ పెంపు విషయంలో ఇంకా ఒక స్పష్టత రాలేదు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ వివాదాన్ని పరిష్కరించాలని అటు వ్యాపారులు, ఇటు వినియోగదారులు కోరుతున్నారు. ఒకవేళ చర్చలు విఫలమైతే, ఈ సమ్మె మరింత కాలం కొనసాగే అవకాశం ఉంది.

# మూడు కార్పొరేషన్ల పాలన ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 2,

హైదరాబాద్ మహానగర పరిధిలో వికేంద్రీకృత నగర పాలనను బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిని మూడు మున్సిపల్ కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ఫిబ్రవరి 11వ తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి మార్చి 31 వరకు ఉద్యోగుల వేతనాలు, ఇతర ఖర్చులు, బిల్లుల చెల్లింపు వంటి అంశాలను జీహెచ్ఎంసీ ద్వారానే నిర్వహించారు. అయితే 2026-27 కొత్త ఆర్థిక సంవత్సరం నేటి ప్రారంభం కావడంతో ఎవరికివారే పరిపాలన ప్రారంభించనున్నారు. ఆదాయం, ఖర్చులను సైతం ఎక్కడికక్కడే నిర్వహించనున్నారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలోని 2,053 చదరపు కిలోమీటర్ల పరిధిని ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ)లను ఏర్పాటు చేసింది. మూడు కార్పొరేషన్ల విభజనలో భాగంగా 689 చదరపు కిలోమీటర్లతో 150 వార్డులతో కూడిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ని ఏర్పాటు చేశారు. 70 లక్షల జనాభా ఉందని అధికారులు చెబుతున్నారు. ఖైరతాబాద్, సికింద్రాబాద్, చార్మినార్, రాజేంద్రనగర్, గోల్కొండ, శంషాబాద్ జోన్లు ఉన్నాయి. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్లలోని 16 సర్కిళ్లు, 76 వార్డులతో కూడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ)గా ఏర్పాటు చేశారు. ఈ కార్పొరేషన్ 613 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. 31.11 లక్షల జనాభా ఉంది. మల్కాజ్‌గిరి, ఉప్పల్, ఎల్బీనగర్ జోన్లలోని 14 సర్కిళ్లు, 74 వార్డులతో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ)గా ఏర్పాటు చేశారు. 654 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 32.52 లక్షల జనాభా ఉందని అధికారులు గుర్తించారు. జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో సుమారు 25 లక్షల ప్రాపర్టీ ట్యాక్స్ అసెస్‌మెంట్లు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. వీటిలో సుమారు 20 లక్షల మంది మాత్రమే రెగ్యులర్‌గా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 31 మార్చి రాత్రి 9 గంటల వరకు రూ.2,501 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు అధికారులు తెలిపారు. మరో రూ.50 కోట్లు వచ్చే అవకాశముందని అధికారుల అంచనా వేస్తున్నారు. మొత్తం రూ.2,550 కోట్లకు పైగా ప్రాపర్టీ ట్యాక్స్ వసూలయ్యే అవకాశం ఉందని అధికారులు లెక్కలు వేసుకుంటున్నారు. బుధవారం నుంచి వసూలయ్యే ఎర్లీబర్డ్ స్కీమ్ ట్యాక్స్ వేర్వేరుగా వసూలు చేయనున్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ సంబంధించి 2026-27 సంవత్సరానికి ముందస్తుగా చెల్లించి ఎర్లీబర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, సీఎంసీ కమిషనర్ సృజన, ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి కోరారు. ఏప్రిల్ నెలలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026?27)కి సంబంధించిన మొత్తం ప్రాపర్టీ టాక్స్‌ను ముందుగానే చెల్లించే వారికి 5 శాతం రాయితీ లభించనుందన్నారు. గత సంవత్సరాల బకాయిలపై ఈ రాయితీ వర్తించదన్నారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా రూ.548 కోట్లు వసూలయ్యాయి.

# ఒరాకిల్ లో ఏం జరుగుతోంది

హైదరాబాద్, ఏప్రిల్ 2,

టెక్ దిగ్గజం ఒరాకిల్ ఒకేసారి 30 వేల మంది ఉద్యోగులపై వేటు వేయడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఊచకోత రాబోయే రోజుల్లోనూ కొనసాగనున్నాయని సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామం ఇప్పుడు భారతదేశంలోని టెక్ హబ్‌లలో కొత్త భయాందోళనలు రేకెత్తిస్తోంది. కంపెనీలు అనుసరిస్తున్న లేఆఫ్‌ల కారణంగా ఐటీ నిపుణులు తమ భారీ పెట్టుబడులను పున:సమీక్షించుకుంటున్నారని తద్వారా రియల్ ఎస్టేట్ రంగంపై తీవ్ర ప్రభావం పడబోతున్నట్లు బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. రెండు దశాబ్దాలుగా భారత్‌లో నెక్స్ట్ లెవల్ గా దూసుకుపోయిన భారత ఐటీ సెక్టార్ వృద్ధి వేగంగా ఇటీవల నెలకొన్న పరిణామలతో తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. ఒరాకిల్ ఇండియా తరహా పరిణామాలు ఇతర కంపెనీల్లోనూ కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే దేశంలోని ఐటీ నగరాలపై తీవ్ర ప్రభావం పడబోతున్నట్లు తెలుస్తోంది. ఐటీ రంగంలో వచ్చిన ఆదాయం ప్రధానంగా బెంగళూరు, హైదరాబాద్ , పూణే, ఎన్‌సీఆర్ నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం బలపడటాని వెన్నెముకగా నిలిచింది. కానీ తాజా లే ఆఫ్ లతో ఈ పరిస్థితులు తారుమారు అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో భారీ ధరలు పెట్టి ఫ్లాట్లు కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు.. ఇప్పుడు తమ ఈఎంఐలను చెల్లించేందుకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఇక ఉద్యోగాల్లో కొనసాగుతున్న వారు రేపు తమకు కూడా ఇదే పరిస్థితి రావొచ్చనే భయంతో తమ నిర్ణయాలను వాయిదా వేసుకునే అవకాశాలు ఉండనుంది. ఐటీ రంగంలో వస్తున్న పెనుమార్పులు ఇప్పుడు సామాన్యుడి సొంతింటి కలపై కోలుకోలేని దెబ్బ తీస్తుండగా ఏఐ ప్రభావం ఐటీ రంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టుతోంది. ఆటోమేషన్ వల్ల ఐటీ కంపెనీల రాబడిలో 2 నుంచి 3 శాతం తగ్గుదల ఉండవచ్చని ఐసీఐసీఐ డైరెక్ట్ అంచనా వేసింది. 2026లో ఇప్పటివరకు నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 25 శాతం పడిపోయింది. గతంలో అమెరికా డెవలపర్ల కంటే భారతీయ డెవలపర్లు తక్కువ శాలరీలకే లభిస్తారనే ఆలోచనలతో ఐటీ కంపెనీలు నడిచాయి. కానీ ఇప్పుడు ఏఐ కోడింగ్ ఏజెంట్లు విద్యుత్ ఖర్చుతోనే పని పూర్తి చేస్తున్నాయి. దీనివల్ల టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి దిగ్గజాలకు ముప్పు పొంచి ఉందని 'సిట్రిని రీసెర్చ్' నివేదిక హెచ్చరించింది.

# గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ఉద్దేశ్యం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 2(భారత శక్తి)గ్రామాల సమస్యల పరిష్కారమే గ్రామ సభల నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం నిర్మల్ గ్రామీణ మండలం వెంగ్వాపేట్ గ్రామ పంచాయతీ భవన ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఉన్నతికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. దాదాపు జిల్లాలో 60 వేల రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామ సభల ద్వారా గ్రామాల్లో గల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని కలెక్టర్ వివరించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, గ్రామాలలో నెలకొన్న సమస్యలను చర్చించి పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులన్నీ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి గ్రామాలు పట్టణాలు అన్ని పరిశుభ్రంగా మార్చామని వివరించారు. అతి త్వరలోనే వైద్య కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అధికారులంతా జవాబుదారీతనంతో పని చేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామ సభలో భాగంగా, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన గ్రామస్తుల వివరాలు చదివి వినిపించారు. ప్రజల కొరకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలను గురించి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు అన్ని పథకాలను సద్వినియోగపరుచుకోవాలని చెప్పారు.

ఈ గ్రామసభలో డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వనిత, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభల ద్వారా స్థానిక సమస్యల పరిష్కారం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02(భారత శక్తి):వార్డు సభల నిర్వహణ ద్వారా వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.



గురువారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేట్, వోచి గల్లి లో ఏర్పాటుచేసిన వార్డు సభలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.

ఈ వార్డు సభ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో పథకాలు అమలు పరుస్తుందని, ప్రజలంతా ఆ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా నిర్ణిత వ్యవధిలోపు వార్డు సభలు ఏర్పాటు నిర్వహించి, స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలాన్ని అర్హులైన వారందరూ పొందాలని చెప్పారు.

గ్రామ సభలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని అధికారులు ప్రజలకు చదివి వినిపించారు. స్థానిక ప్రజలు వివిధ పథకాల రూపంలో పొందిన లబ్ధి వివరాలు చదివి వినిపించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు.

అనంతరం, ఇటీవలి జిల్లాకు రెండు స్కోచ్ అవార్డులు లభించడానికి గాను విశిష్ట కృషి చేసిన కలెక్టర్ ను మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు శాలువాలతో సన్మానించి ,అభినందనలు తెలియజేశారు.

ఈ వార్డు సభలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య, గణేష్ చక్రవర్తి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, స్థానిక ప్రజలు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎస్పీని ఆహ్వానించిన బాదం ప్రవీణ్

ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (భారత శక్తి) : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు బాదం ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆహ్వానించారు.



ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎస్పీకి అంబేద్కర్ జయంతి సంబంధిత పోస్టర్లు అందజేసి, పోస్టర్ ఆవిష్కరణ చేశారు. కమిటీ తరపున ఎస్పీని ఏప్రిల్ 14న సాయంత్రం 4 గంటలకు ఏటూరునాగారం వై జంక్షన్ లో నిర్వహించనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలుకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానం అందజేశారు.ఎస్పి కమిటీ సభ్యులతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ డా. అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించడానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి అంబేద్కర్ ఆదర్శాలను ప్రచారం చేయడం లక్ష్యంగా ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా వాలీబాల్ టోర్నమెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు,బహుమతుల పంపిణీ, ప్రసంగాలు తదితర వేడుకలు ఏర్పాటు చేయనున్నారు.ఏప్రిల్ 14, 15, 16 తేదీల్లో వివిధ కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపింది.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలువేరు అన్నమయ్య కార్యదర్శి వేంపల్లి శంకర్ కోశాధికారి పరికి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

## - తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 2:



విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిసన్, అన్‌మ్యాన్డ్ మరియు పీస్ రేటు కార్మికుల సమస్యల సాధనకై తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా సంగారెడ్డి సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా మరియు వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఏసీ రాష్ట్ర నాయకులు ప్రశాంత్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో గత 30--35 సంవత్సరాలుగా నమ్మకంగా సేవలు అందిస్తున్న కార్మికులను గత ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చినా, పూర్తి స్థాయిలో అమలు చేయలేదని తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, వసతులు ఇవ్వకుండా సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ అమలు చేయడం వల్ల కార్మికులు గత ఎనిమిది సంవత్సరాలుగా నిరసనలు, పోరాటాలు చేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం మరియు యాజమాన్యాల దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు.విద్యార్హత ఆధారంగా ఆర్టిజన్లను రెగ్యులర్ పోస్టుల్లోకి మార్చాలని, ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్‌గా ఏపీ ఏసీబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని ప్రధాన డిమాండ్‌గా అన్ని సంఘాలు యాజమాన్యాలకు లిఖితపూర్వకంగా తెలియజేశాయని చెప్పారు.విద్యుత్ సంస్థల యాజమాన్యాలు స్పందించకపోవడంతో టీవీఏ ఈ జేఏసీ ఆధ్వర్యంలో యాజమాన్యాలకు డిమాండ్ నోటీసు అందజేయడం జరిగింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు జేఏసీగా గా ఏర్పడి పోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు.ఇప్పటికైనా విద్యుత్ సంస్థల యాజమాన్యాలు మరియు ప్రభుత్వం స్పందించి ఆర్టిజన్ ఉద్యోగులను పూర్తి స్థాయిలో రెగ్యులరైజ్ చేసి, రెగ్యులర్ ఉద్యోగులకు అందిస్తున్న అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ముందుగా ప్రకటించిన విధంగా ఈ నెల 7వ తేదీన 20 వేల మంది విద్యుత్ కార్మికులతో వరంగల్‌లోని టీజీఎన్పిడిసిఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించి, తదుపరి రోజు నుండి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో × ఐ ఎన్ టి యు సి 327 రాష్ట్ర కార్యదర్శి శ్రీ భోపాల్ రెడ్డి, టీవీ ఏఈ జెఏ సి రాష్ట్ర ఖజాంచి ప్రశాంత్, జిల్లా నాయకులు దుర్గా నాయక్ , సాదుల్ హుస్సేన్ , రవీందర్,సుధాకర్,శివ, ప్రదీప్ మరియు శివరాజ్ సంగారెడ్డి డివిజన్ నుండి; మురళి మోహన్ , ఫిరోజ్ జోగిపేట్ డివిజన్ నుండి; రంజిత్ , రాజేందర్, సుధాకర్ పటాన్‌చెరు డివిజన్ నుండి; మరియు భూపాల్ రెడ్డి, గోపీ, సంతోష్ కుమార్ , కృష్ణ ,నర్సింలు జహీరాబాద్ డివిజన్ నుండి పాల్గొన్నారు. మొత్తం 600 మందికి పైగా ఆర్టిజన్లు హాజరయ్యారు.

# అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు బంగారుభవిష్యత్తు : మంత్రి సీతక్క

ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (భారత శక్తి): అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు బంగారు భవిష్యత్తు ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని లక్నవరం క్రాస్ వద్ద ఉన్నా కిచెన్ షెడ్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ లతో కలిసి గురువారం అంగన్వాడి టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్ లను పంపిణీ చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడానికి,డిజిటలైజేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రభుత్వం నూతన స్మార్ట్ ఫోన్లను అందిస్తుందని స్పష్టం చేశారు. నూతన స్మార్ట్ ఫోన్ ద్వారా అంగన్వాడి టీచర్లు గర్భిణీలు, బాలింతలు, 0-6 సంవత్సరాల పిల్లల వివరాలను నమోదు చేసి వారి వివరాలను డిజిటల్ రికార్డులో భద్రపరచడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలు మహిళలు రోజువారి హాజరు నమోదు చేయాలని, పిల్లల ఎత్తు, బరువు, పోషక ఆహారం పంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి డేటా అందించాలని అన్నారు.వీటి ద్వారా అంగన్వాడీ కేంద్రంలో పనితీరు ఒకే చోట నుంచి మానిటరింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్: అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న 5జి స్మార్ట్ ఫోన్ లను వినియోగిస్తూ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు అంగన్వాడి కేంద్రాల పనితీరును పిల్లలు, గర్భిణి స్త్రీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలు అందించే పౌష్టిక ఆహార వివరాలను ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతుందని గ్రామాలలో ఉండే పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేరే విధంగా చూడాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించి వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని,అంగన్‌వాడీ కేంద్రాలు సౌకర్యాల వసతులతో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తూ ప్రీ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం విద్యను కూడా ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు, రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ, స్థానిక సర్పంచ్ మేకల రాధా, డి డబ్ల్యు ఓ ప్రేమలత, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# మతిభ్రమించి మాట్లాడుతున్నారా.!

## -కడు పేదలు లేని తెలంగాణను తీర్చిదిద్దడం మీకు సాధ్యమేనా.?

## -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

మణుగూరు, ఏప్రిల్ 02 (భారతశక్తి): కేరళం ఎన్నికల పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని, విజయన్ పై రేవంత్ రెడ్డి విమర్శలను ఖండిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య తెలిపారు. గురువారం స్థానిక సిపిఎం భవనంలో ముఖ్య నాయకులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళం సీఎం విజయన్ కు ఓటేస్తే మోడీకి ఓట్లేసినట్టేనని, అది మోడీ బ్రదర్స్ అని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒకనాడు తెలంగాణకు ప్రధాని మోడీ వస్తే పెద్దన్న అని పొగిడి, ఇప్పుడు విజయన్ ను, మోడీ బ్రదర్స్ అని మతిభ్రమించి అపరిచితుడు లా ముఖ్యమంత్రి కేరళం ప్రచారంలో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు తప్ప ఆరు గ్యారంటీల అమలులో విఫలమయ్యారన్నారు. తెలంగాణలో వైద్యాన్ని వ్యాపారమయం చేశారని విమర్శించారు. పేదల ప్రాణాలు గాల్లో పోతున్న పట్టించుకున్న వారే లేరన్నారు. కేరళలో అబద్ధ ప్రచారాలను వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలనే అమలు చేయలేని తెలంగాణ ముఖ్యమంత్రి కేరళ ముఖ్యమంత్రి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ రాష్ట్ర ప్రజలు మళ్ళీ ఎల్డిఎఫ్ కే పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పిట్టల నాగమణి, సత్యనారాయణ, ఆర్ శ్రీను, గుండి బీమా తదితరులు పాల్గొన్నారు.



# సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి:జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

## బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 02 :




సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్, బిసి కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్, కల్లుగీత కార్మికుల అధ్యక్షులు రమేష్, వీరేశం, ఆశన్న, వినయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా టీవీ ప్యానెల్ ప్రారంభం

## -కలెక్టర్ చొరవతో కళాశాలలో ఆధునిక సదుపాయాలు

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 02: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కామారెడ్డిలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వారు రామ్ కీ ఫౌండేషన్ పరివర్తన ప్రాజెక్టు కింద విద్యార్థుల డిజిటల్ శిక్షణను అభివృద్ధి చేయడానికి రెండు 75 సెంటీమీటర్ల టీవీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక శ్రద్ధ వహించి, కళాశాలకు ఈ సదుపాయాలను సమకూర్చారు.

ఇదేవిధంగా, కామారెడ్డి జిల్లాలోని మొత్తం 20 జూనియర్ కళాశాలలకు 40 టీవీలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్య జిల్లాలోని 20 కళాశాలలకు అదనంగా 80 టీవీ ప్యానెల్‌లను అందజేశారు.

ఈ టీవీ ప్యానెల్‌లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం , డిప్యూటీ ఎమ్మార్వో , హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ నరేష్ గౌడ్ , కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పాలన అంటే పేపర్ల మీద కాదు చేతల్లో చూపెట్టాలి: ఎమ్మెల్యే గండ్ర సత్తన్న

రేగొండ, ఏప్రిల్ 2 (భారత శక్తి ): పాలన అంటే పేపర్ల మీద కాదు చేతల్లో చూపెట్టడం అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.

గురువారం ఘనపురం మండలం చెల్పూర్, రేగొండ మండల కేంద్రంలో జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాశ్ రెడ్డి, ప్రజాపాలన అబ్జర్వర్ హుస్సేన్ బాబా తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మొదటగా గ్రామస్థులతో కలిసి రాష్ట్ర గీతాన్ని ఆలపించి ప్రజా పాలనలో అందుతున్న సంక్షేమ పథకాల వీడియోను గ్రామస్థులతో కలిసి వీక్షించారు. అనంతర రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రత్యేక అధికారులు చదివి వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారుల వివరాలను గ్రామ సభలో చదివి వినిపించారు.

ఈ గ్రామసభలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పాలన అంటే పేపర్ల మీద కాదని చేతల్లో చూపించాలని ప్రభుత్వం ఏర్పడిన 28 నెలల కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించడం, ప్రజలకు కావలసిన అవసరాలు తెలుసుకోవడం కోసం 99 రోజుల ప్రణాళిక కార్యాచరణను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి వార్డు, గ్రామ స్థాయి నుండి అభివృద్ధి జరగాలని ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి కుటుంబం వరకు అందించి నిరుపేదలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, కార్పోరేట్ విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరించారు. రానున్న జూన్ మాసం నుండి ఇన్సూరెన్స్ అమలు, పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంటి

అనేక సంక్షేమ పథకాలు అమలు చేయ బోతున్నామని తెలిపారు. రాష్ట్రంలోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ప్రతి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6వ తేది నుండి జూన్ 12 వరకు వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని గ్రామ పంచాయతిలు, మున్సిపల్ వార్డులలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామసభల ద్వారా వార్డు, గ్రామ స్థాయిలో ప్రజలు సమస్యలను నేరుగా అధికారులకు తెలియచేస్తారని వాటిని ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో ప్రభుత్వం పారిశుధ్యం, ఫైళ్ళ క్లియరెన్స్, గ్రామసభల నిర్వహణ, ఆరోగ్య శిబిరాలు, రహదారి భద్రత, సంక్షేమ పథకాలు అమలు పై సమావేశాలు, డ్రగ్స్ మత్తు మందులు నివారణ, ఉపాధి అవకాశాలు స్పోర్ట్స్, మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలపై సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజాపాలన కార్యక్రంలో ప్రభుత్వం కొన్ని వెసులుబాట్లు కల్పించిందని ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, మండల ప్రత్యేక అధికారులుతో పాటు వివిధ శాఖల అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీఓలు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు అంగన్వాడి టీచర్లు ఆయా వర్కర్లు వివిధ శాఖ సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష గౌడును పరామర్శించిన గ్రామ సర్పంచ్

## -ముత్తాయి కోట సర్పంచ్ గుండారం కిరణ్ గౌడ్

మెదక్ జిల్లా, ఏప్రిల్ 02 (భారత శక్తి న్యూస్):




ముత్తాయికోట గ్రామానికి చెందిన గుండారం లచ్చగౌడ్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉండగా ముత్తాయికోట సర్పంచ్ గుండారం కిరణ్ గౌడ్ హాస్పిటల్ కు వెళ్ళి వారి పరామర్శించి చికిత్స కి అవసరం అయ్యే ఖర్చులను మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ ని కలిసి వారికి వివరించడం జరిగింది. శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ వెంటనే స్పందించి (ఎల్ ఓ సి)గా 300000/- (మూడు లక్షల రూపాయల ) మంజూరు చేయించడం,వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఎల్ ఓ సి ఇచ్చిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు హనుమంత్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇందుకు సహకరించిన మండల్ నాయకులకు బాలకిషన్ కి, మహేందర్ కి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పరుశురాం గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదములు కిరణ్ గౌడ్ తెలిపారు.

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 2 (భారత శక్తి ): ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.



బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు.

సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండలో 50 పడకల ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించిన షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 02: దోమకొండ మండల కేంద్రంలో నూతనంగా మంజూరు చేయించిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కేటాయించిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలిస్తూ, స్థానికంగా ఉన్న పలు సమస్యలను తెలుసుకున్నారు.



స్థలానికి సంబంధించిన సమస్యలపై అధికారులు, స్థానిక ప్రజలతో చర్చించి, వెంటనే పరిష్కరించాల్సిన అంశాలపై సూచనలు ఇచ్చారు. ఆసుపత్రి నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, దోమకొండ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ 50 పడకల ఆసుపత్రి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అన్ని అనుమతులు పూర్తి చేసి త్వరలోనే ఆసుపత్రి నిర్మాణపనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 02: బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో



సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు. .

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ధైర్యసాహసాలు, సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం" అని కొనియాడారు. . సామాజిక న్యాయం, సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత అని పేర్కొన్నారు. ఆయన జీవితం, సేవలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని పాపన్న సేవలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ , గౌడ కుల సంఘ నాయకులు రాజా గౌడ్, వెంకట్ గౌడ్, స్వామి, శాంతయ్య, అశ్వక్, నరేష్, జీవన్, స్వప్న, సునీత, బీసీ సంఘం నాయకులు నాగరాజు, ఇతర గౌడ సంఘ నాయకులు, జిల్లా అధికారులు , పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సెంట్రమ్ హౌసింగ్ ఫైనాన్స్‌లో మెజారిటీ వాటాను కొనుగోలు చేసిన వీవర్ సర్వీసెస్



ముంబై, ఏప్రిల్ 02(భారత శక్తి ప్రతినిధి ):వీవర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సెంట్రమ్ కాపిటల్ లిమిటెడ్ నుండి సెంట్రమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లో 75.01శాతం నియంత్రిత వాటాను కొనుగోలు చేసింది. భారతదేశం అంతటా వెనుకబడిన కుటుంబాలకు ఇంటి యాజమాన్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే దాని నిబద్ధతను బలోపేతం చేసింది. లావాదేవీ అవసరమైన అన్ని నియంత్రణ మరియు వాటాదారుల ఆమోదాలను పొందింది.

భారతదేశం అంతటా ఒక ఇంటిని సొంతం చేసుకోవడం అనేది కుటుంబాల యొక్క అతిపెద్ద ఆకాంక్షలలో ఒకటి. అయినప్పటికీ చాలా మందికి ముఖ్యంగా చిన్న పట్టణాలలో మరియు స్వయం ఉపాధి విభాగాలలో ఉన్నవారికి, అధికారిక గృహ రుణాలను పొందడం ఒక సవాలుగా కొనసాగుతోంది. పరిమిత డాక్యుమెంటేషన్, సక్రమంగా లేని ఆదాయాలు మరియు తగిన ఆర్థిక ఉత్పత్తుల కొరత తరచుగా వాటిని సాంప్రదాయ రుణదాతల పరిధిలో ఉంచకుండా ఉంటాయి.

ఈ సముపార్జనతో, వీవర్ సర్వీసెస్ సరళమైన, విశ్వసనీయమైన మరియు మరింత సమగ్రమైన హోమ్ లోన్ సొల్యూషన్‌లకు యాక్సెస్‌ను విస్తరించడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# సుంక్లి గ్రామంలో గ్రామ సభ విజయవంతం: ఎంపీడీవో ప్రదీప్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (భారత శక్తి): బైంసా మండలంలోని సుంక్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి కార్యక్రమం భాగంగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వ పథకాలపై గ్రామ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని, అందుకు గ్రామస్థులు సహకరించాలని అధికారులు సూచించారు.

గ్రామంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, రైతులు మరియు పేద ప్రజలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పూర్తిగా పొందేలా జాగ్రత్తలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ.లక్ష్మణ్. ఎంపీడీవో ప్రదీప్. గ్రామ కార్యదర్శి, దేవన్న. గ్రామ సర్పంచ్ ఆదిరత్న సత్యనారాయణ. ఉప సర్పంచ్ బూర్గుల ద్రౌపతి భాయి గంగాధర్. మరియు వార్డు సభ్యులు పాల్గొని గ్రామ ప్రజలకు సూచనలు చేశారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఈ గ్రామ సభలో గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## -పిల్లల సంక్షేమ పర్యవేక్షణకు గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు
## -ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి




ఖమ్మం బ్యూరో, భారత శక్తి, ఏప్రిల్ 02:

ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రభుత్వం అమలు చేయబోయే వివిధ పథకాలను వివరించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటికి 5 లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకం ప్రవేశ పెడుతుందని అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ద్వారా గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా గ్రామసభలో చర్చ జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ తీసుకుందని అన్నారు. వైద్య శాఖ, రోడ్డు భద్రత, మహిళా సంక్షేమం, యువజన క్రీడా శాఖ, త్రాగునీటి సరఫరా, వ్యవసాయం వంటి వివిధ శాఖల ద్వారా జూన్ 12 వరకు వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. వైద్య శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహణ, గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ద్వారా రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పన, ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు దృష్టిలో ఉంచుకొని రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రాధాన్యత ప్రకారం ఎంపిక చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా లబ్దిదారులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ఏఎన్ఎం, ఆశా, తల్లితండ్రులు, సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలను అడ్డుకోవడం, పిల్లలందరూ చదువుకునేలా చూడటం, పిల్లలకు మంచి పోషకాహారం అందేలా చూడటం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలల వద్ద కోతుల సమస్య పరిష్కరించడం కోసం దశల వారీగా సోలార్ ఫెన్సింగ్ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేయాలని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు చాలా కీలకమని, పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడవద్దని, బయట ఇచ్చే చాక్లెట్, చిరు తిండ్లను పిల్లలు తినకుండా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం గ్రామసభలో పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన ప్రజల వివరాలు ప్రదర్శించి, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎంపిడివో రమాదేవి, తహసీల్దార్ రమాదేవి, ముష్టికుంట గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్కె. సైదులు, ఎఇఓ త్రివేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సాదర వీడ్కోలు

వైయస్సార్ కడప,ఏప్రిల్02(భారత శక్తి ):

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వై ఎస్ ఆర్ కడప జిల్లా పర్యటన ముగించుకొని గురువారం ఉదయం 10.25 గం.లకు ప్రత్యేక హెలికాప్టర్ లో హైదరాబాదుకు బయలుదేరగా సాదర వీడ్కోలు లభించింది.

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,కర్నూలు రేంజ్ డి ఐ జీ కోయా ప్రవీణ్,ఎస్ పి షెల్కే నచికేత్ విశ్వనాథ్,జెసి డా.నిధి మీనా, రాజం పేట సబ్ కలెక్టర్ భావన,టి డి పి జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి,కడప ఆర్ డి ఓ మురళీ అధికారులు,ప్రజా ప్రతినిధులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో రామరాజ్యం స్థాపన: సీఎం నారా చంద్రబాబు నాయుడు

# జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన కళ్యాణ వేదిక

## – శ్రీరాముడు, శ్రీవారి అనుగ్రహంతో ప్రజా రాజధానిగా అమరావతి



కడప, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 2: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి సన్నిధిలో బుధవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ సీతారాముల దివ్య కళ్యాణోత్సవం అనంతరం కళ్యాణ వేదిక వద్ద భక్తులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు.జై శ్రీరామ్ నినాదాలతో ముఖ్యమంత్రి వేదికపై తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఒంటిమిట్ట శ్రీరాముడు మరియు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి అనుగ్రహంతో ఆంధ్రప్రదేశ్‌లో రామరాజ్యం స్థాపన జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఒంటిమిట్టలోని ప్రాచీన శ్రీ కోదండరామాలయాన్ని టీటీడీ ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఇటీవల పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసే బిల్లుకు ఆమోదం లభించినట్లు వెల్లడించిన ముఖ్యమంత్రి, దేవేంద్రుడు పాలించిన దేవతల రాజధాని అమరావతి స్ఫూర్తితో ప్రజల రాజధానిని అభివృద్ధి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రీరాముడు, శ్రీవారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు.కళ్యాణ వేదిక వద్ద భారీగా తరలివచ్చిన భక్తజన సమూహం మధ్య జై శ్రీరామ్ నినాదాలు మార్మోగగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# దళిత క్రైస్తవుల మీద సుప్రీంకోర్టు తీర్పును పునః పరిశీలించాలి.

## -బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు- ధనుంజయ నాయుడు డిమాండ్




సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 2:

బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు సూర్యాపేట పట్టణ సిపిఐ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జంపాల మలయ్య, సిపిఐ నాయకులు ఎండి గౌస్ పాషా లతో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొమ్మ గాని ధర్మం భిక్షం భవన్లో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన క్రైస్తవ పాస్టర్ మీద జరిగినటువంటి దాడిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు దళిత క్రైస్తవులకి ఎస్సీ హక్కులతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద రక్షణ పొందలేరన్న తీర్పును సుప్రీంకోర్టు సమర్ధించడాన్నీ బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తీవ్రంగా ఖండించారు.

భారతదేశంలో మతం మారినంత మాత్రాన కులం మారదు, అంటరానితనం, వివక్ష మారదన్న ప్రాథమిక అవగాహనతో కూడినటువంటి కనీస చట్ట రక్షణను సుప్రీంకోర్టు గ్రహించాలని, సుప్రీంకోర్టు ద్వారా మోడీ ఆర్ఎస్ఎస్,బిజెపి, సంఘపరివార్ వగైరాలు తమ అజెండాను పలికించడం బాధాకరమని గతంలో బాబర్ మసీదు తీర్పు మీద తీర్పునిచ్చిన న్యాయమూర్తులకు గవర్నర్ పదవులు,పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పదవులు, రాజ్యసభ ఎంపీలు వంటి పదవులు కట్టబెట్టుతున్నారని అన్నారు.

ఇప్పుడు కూడా దళిత క్రైస్తవులకి హక్కులు వర్తించదు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కింద రక్షణ పొందలేరన్న తీర్పును ఇచ్చిన హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు భవిష్యత్తులో బిజెపి తరఫున మంచి పదవులు ఇస్తామని మభ్యపెడతారని

కావున భారత రాజ్యాంగ ఆర్టికల్ 25 నుంచి 28 వరకు పొందుపరచినటువంటి ప్రకారం భారతదేశంలోని పౌరుడు వారికి ఇష్టమైన మత విశ్వాసాలను చేపట్టొచ్చనే చట్టబద్ధతను విస్మరించి,1950 సంవత్సరంలో రాష్ట్రపతి సవరణ బిల్లును ఉదహరించి ఇలాంటి దుర్మార్గ తీర్పునివ్వడం ఎస్సీలకు చేసే అన్యాయమని తెలిపారు.బిజెపి సంఘ్ పరివార్,విశ్వహిందూ పరిషత్,ఆర్ఎస్ఎస్ వారి కుట్రలో భాగమని,కావున సుప్రీంకోర్టు దళిత క్రైస్తవుల మీద ఇచ్చినటువంటి తీర్పును పరిశీలించాలని,అలాగే దేశమంతా కూడా నిరసనలుతో బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం నేర్పిస్తారని ఆయన హెచ్చరించారు.

## బిజీ షెడ్యూల్ వల్లనే డ్రాగన్‌లో నటించలేకపోయా

### మళయాళ నటుడు టొవినో థామస్ వెల్లడి



**టాకీస్:** టాలీవుడ్ హీరో ఎన్టీఆర్– కన్నడ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో 'డ్రాగన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ఓ పాత్ర కోసం మలయాళ నటుడు టొవినో థామస్‌ని చిత్ర బృందం ఎంపిక చేయనున్నట్లు ఇటీవల వార్తలొచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై టొవినో స్పందించారు. తన కొత్త సినిమా 'పళ్లిచట్టంబి' ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో క్లారిటీ ఇచ్చారు. మలయాళంలో వేరే సినిమాలు చేస్తుండటంతో.. డేట్స్ సర్దుబాటు కాక 'డ్రాగన్'లో నటించట్లేదని తెలిపారు. ' తెలుగు సినిమాల్లో నటించాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. మలయాళంలో వర్కింగ్ కల్చర్ టాలీవుడ్‌కు భిన్నంగా ఉ ంటుంది. తక్కువ సమయంలోనే షూటింగ్ పూర్తి చేస్తాం. తెలుగు చిత్రాల షూటింగ్ షెడ్యూల్స్ ఎక్కువ ఉంటాయి. పైగా ఒకేసారి రెండు/మూడు చిత్రాల్లో నటించడం నాకు ఇష్టం ఉండదు. ఒక సినిమా పూర్తయ్యాకే మరో సినిమా చేస్తుంటా. ఒకవేళ నేను టాలీవుడ్‌లో ఓ పెద్ద సినిమాలో నటిస్తే.. నేను అంగీకరించిన మూడు/నాలుగు మలయాళ చిత్రాలపై ప్రభావం పడుతుంది. అందుకే తెలుగు సినిమాల్లో నటించలేకపోతున్నా' అని వివరించారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహించిన 'పళ్లిచట్టంబి' ఏప్రిల్ 10న తెలుగులోనూ విడుదల కానుంది.

## సెట్స్‌లో నటి పట్ల అసభ్య ప్రవర్తన

### మళయాళ దర్శకుడు రంజిత్ అరెస్ట్



**టాకీస్:** ప్రముఖ మలయాళ దర్శకుడు రంజిత్ బాలకృష్ణన్‌ను లైంగిక వేధింపుల ఆరోపణలపై కొచ్చి పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక యువ నటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎర్నాకుళం సెంట్రల్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఒక సినిమా సెట్‌లో రంజిత్ తనతో అనుచితంగా ప్రవర్తించారని ఇటీవల ఓ నటి ఫిర్యాదు చేసింది. ఈ ఆరోపణల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ప్రాథమిక విచారణ కోసం కొచ్చికి తరలించారు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించడానికి ముందు, చిత్ర యూనిట్‌లోని అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేశారు. కమిటీ సభ్యులు దానిని పరిశీలించి, అది తీవ్రమైన అంశంగా గుర్తించడంతో తదుపరి చర్యల కోసం కేసును కేరళ పోలీసులకు బదిలీ చేశారు. హేమ కమిటీ నివేదిక వెలువడిన తర్వాత మలయాళ సినీరంగంలో బయటపడుతున్న వరుస వేధింపుల కేసుల్లో ఇది మరొకటి కావడం గమనార్హం. గతంలోనూ రంజిత్‌పై ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. 2024లో బెంగాలీ నటి చేసిన వేధింపుల ఆరోపణల వల్ల ఆయన తన కేరళ చలనచిత్ర అకాడమీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.



## ఐదు భాషల్లో ఫుల్ బిజీగా ఉన్న లేడీ సూపర్ స్టార్


**టాకీస్:** నయనతార.. ఈ స్టార్ హీరోయిన్ కు లేడీ సూపర్ స్టార్ అనే బిరుదు ఉంది. బాలీవుడ్‌లోనూ ఈ బ్యూటీకిడిమాండ్ పెరిగింది. షారుఖ్ 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది. నయనతార అసలు పేరు డయానా మరియం కురియన్. 2003లో 'మనసీనక్కరే' అనే మలయాళ చిత్రంతో సినీ ప్రయాణం మొదలుపెట్టింది. మలయాళంలో కొన్ని సినిమాలు చేసిన తర్వాత తెలుగు, తమిళ చిత్రాల వైపు అడుగులేసింది. 'అయ్యా' ఆమె తొలి తమిళ చిత్రం. 2011లో 'శ్రీరామరాజ్యం' సినిమాలో ఆమె నటనకుగాను ఫిలింఫేర్ అవార్డు అడుకుంది. 2011కి ముందు నయనతార క్రిస్టియన్. 2011లో క్రిస్టియన్ మతాన్ని విడిచిపెట్టి హిందూ మతాన్ని స్వీకరించింది. నయనతార 2022లో దర్శకుడు విఘ్నేష్ శివన్‌ని పెళ్లాడింది. ఆ తర్వాత సరోగసీ ద్వారా ఇద్దరు తల్లిదండ్రులు అయ్యారు. వీరికి కవలలు. ప్రస్తుతం సౌత్ లో అత్యంత రెమ్యునరేషన్ తీసుకుంటుంది నయనతార. ఒక్కో సినిమాకు 20 నుంచి 25 కోట్ల రూపాయలు వసూల్ చేస్తుంది. రీసెంట్ డేస్ లో నయన్ సినిమాల స్పీడ్ పెంచేసింది. తెలుగు తమిళ్, హిందీ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది ఈ చిన్నది. అలాగే మలయాళంలోనూ సినిమాలు చేస్తుంది. ఇప్పటికే రెండు సినిమాలను లైనప్ చేసింది. ఇక ఇప్పుడు కన్నడ భాషలోనూ నటిస్తుంది. ఇలా ఐదు భాషల్లో నటిస్తూ యమా బిజీగా ఉ ంది ఈ అందాల తార.

## మళ్లీ రాణిగా రాబోతున్న కంగనా..

### త్వరలోనే 'క్వీన్ 2' షురూ!

**టాకీస్:** బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన చిత్రం 'క్వీన్'. వికాస్ బల్ దర్శకత్వంలో 2013లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా కంగనాకు నేషనల్ అవార్డును తెచ్చిపెట్టింది. ఒక సాధారణ అమ్మాయి తన పెళ్లి రద్దయ్యాక ఒంటరిగా హనీమూన్‌కు వెళ్లి, అక్కడ తనను తాను ఎలా ఆవిష్కరించుకుంది అనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. అయితే తాజాగా ఈ సూపర్ హిట్ చిత్రానికి సీక్వెల్ రాబోతున్నట్లు బాలీవుడ్ మీడియా వర్గాల నుంచి వార్తలు వస్తున్నాయి.

తాజాగా రాబోతున్న ఈ సీక్వెల్‌లో కంగనా రనౌత్ మరోసారి 'రాణి' పాత్రలో అలరించడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. మొదటి భాగంలో రాణి ప్యారిస్, ఆమ్‌స్టర్డ్యామ్ వంటి యూరప్ నగరాల్లో పర్యటిస్తే, ఈ 'క్వీన్



2' చిత్రంలో ఆమె ప్రయాణం మన దేశంలోని వివిధ మెట్రో నగరాల చుట్టూ సాగనుందని బాలీవుడ్ మీడియా వర్గాల సమాచారం. మొదటి భాగాన్ని అద్భుతంగా తెరకెక్కించిన దర్శకుడు వికాస్ బహ్ల్ ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతున్నారు. ఈ సినిమాలో కంగనా మినహా పాత నటీనటులు ఎవరూ ఉండరని, ఎక్కువ శాతం కొత్త థియేటర్ ఆర్టిస్టులను ఎంపిక చేసుకుంటున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న కంగనా ఈ సినిమా షూటింగ్ కోసం ప్రత్యేకంగా డేట్స్ కేటాయించినట్లు సమాచారం. ముంబైలో వేసిన ప్రత్యేక సెట్‌లో ఏప్రిల్ నెలాఖరు నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని, దాదాపు మూడు నెలల్లోనే ఈ సినిమాను పూర్తి చేసేలా చిత్ర యూనిట్ ప్రణాళికలు సిద్ధం చేయబోతున్నట్లు టాక్.

## 3కోట్ల ఫుట్‌ఫాల్స్ దాటేసిన ధురంధర్-2

టాకీస్: రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది. వసూళ్లలోనే కాకుండా, థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య (ఫుట్‌ఫాల్స్) విషయంలో కూడా ఈ సినిమా బాలీవుడ్‌లో సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో 3 కోట్ల ఫుట్‌ఫాల్స్‌ను దాటేసింది. కరోనా తర్వాత ఈ ఘనత సాధించిన ఆరో హిందీ చిత్రంగా 'ధురంధర్ 2' నిలిచింది. గతంలో 'గదర్ 2', 'జవాన్', స్త్రీ 2, ఛావా, 'ధురంధర్' మొదటి భాగం మాత్రమే ఈ మార్కును చేరుకున్నాయి. ప్రస్తుతం హిందీ వెర్షన్లలో అత్యధిక ఫుట్‌ఫాల్స్ సాధించిన చిత్రంగా 'పుష్ప 2' (దాదాపు 4 కోట్లు) కొనసాగుతోంది. అయితే, 'ధురంధర్: ది రివెంజ్' హవా చూస్తుంటే.. ఫుల్ రన్ ముగిసే సమయానికి అన్ని భాషల్లో కలిపి 5 కోట్ల ఫుట్‌ఫాల్స్‌ను సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఈ రెండు భాగాలు కలిపి మొత్తం 8 కోట్లకు పైగా టికెట్లు అమ్ముడవడం అనేది భారతీయ సినిమా చరిత్రలో ఒక అసాధారణమైన విజయంగా రికార్డు సృష్టించనుంది. కలెక్షన్ల పరంగా 'ధురంధర్ 2' సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన 13వ రోజు కూడా ఈ చిత్రం అద్భుతమైన వసూళ్లను సాధించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా రూ.1400 కోట్ల మార్కును



దాటిన తొలి బాలీవుడ్ చిత్రంగా చరిత్ర సృష్టించింది. భారతదేశంలో ఈ సినిమా ఇప్పటివరకు రూ.899 కోట్ల నెట్ వసూళ్లను సాధించగా, బుధవారం మార్నింగ్ షోలతో రూ.900 కోట్ల మైలురాయిని చేరుకుంది. రెండో వీకెండ్‌లో రూ.170 కోట్లు వసూలుచేయడంతో భారతీయ సినిమా చరిత్రలోనే అత్యధిక రెండో వారాంతపు వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది.

## 10న వస్తున్న లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ

టాకీస్: తమిళ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ సినిమాలో టాలీవుడ్ బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే సెన్సార్ పనులు పూర్తి చేసుకుని సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, అనేక వాయిదాల తర్వాత ఏప్రిల్ 10న తమిళంతో పాటు తెలుగులోనూ గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగులో టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ విషయానికి వస్తే.. ఇది 2040వ సంవత్సరం నేపథ్యంలో సాగే ఒక ఆసక్తికరమైన ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ డ్రామాగా కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలోని ఇన్‌స్టంట్ రిలేషన్ షిప్స్‌ను ఇష్టపడని హీరో(ప్రదీప్ రంగనాథన్) హీరోయిన్ (కృతి శెట్టి), పాతకాలం నాటి స్వచ్ఛమైన ప్రేమను కోరుకుంటారు. అయితే వీరి ప్రేమకథకు ఎస్. జే సూర్య ఎలా అడ్డుపడతాడు. ఎస్. జే సూర్య నడుపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సంస్థ ఉద్దేశ్యం ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇందులో ప్రేమ గురించే కాకుండా 2040లో ఏం మార్పులు రాబోతున్నాయి అనే చిన్న చిన్న విషయాలను కూడా చాలా చక్కగా చూపించారు మేకర్స్. యోగి బాబు, సీమన్, గౌరీ కిషన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నఈ




చిత్రాన్ని లేడీ సూపర్ స్టార్ నయనతారతో కలిసి ఎస్.ఎస్. లలిత్ కుమార్ నిర్మించారు.


# బాలాపూర్‌లో ఘనంగా హనుమాన్ జయంతి

* **ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పారిజాత నర్సింహారెడ్డి**

బాలాపూర్, ఏప్రిల్ 2 (భారత శక్తి) : మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ డివిజన్ పరిధిలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు హనుమాన్ దేవాలయాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తిశ్రద్ధలతో వేడుకలు:**

బాలాపూర్ ప్రాంతంలోని వివిధ వీధుల్లో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయాలను పారిజాత నర్సింహారెడ్డి సందర్శించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మొక్కులు





చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు.

**పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, బాలింగని జంగయ్య, పగడాల ఉమేష్ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు హనుమన్నామ స్మరణతో మారుమోగాయి.




# ఘనంగా జనగామ జిల్లా కేంద్రంలో బాహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 316 వర్ధంతి

జనగామ, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 02: ప్రజా సంఘాల కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండపల్లి శంకరయ్య, ప్రజావాగ్గేయకారుడు సాంబరాజు యాదగిరి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి అజారాద్దీన్, జిల్లా కమిటీ సభ్యులు బాల్నే ఉమాపతి, బసవగాని మహేందర్, వడ్లకొండ వెంకటేష్, బైరగొని వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోతుకునూరి ఉపేందర్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు పొత్తుకూనూరి చారి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి పిల్లలకు దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ కోతి స్రవంతిప్రవీణ్

భారత శక్తి ప్రతినిధి /జనగామ, ఏప్రిల్ 02: దేవరుప్పుల మండలంలోని కోలుకొండ అంగన్వాడి సెంటర్ లోనీ విద్యార్థులకు సర్పంచ్ కోతి స్రవంతి ప్రవీణ్ గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు గర్భిణీ స్త్రీలు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఈ సందర్భంగా ఉప సర్పంచ్ చింత జయమ్మ, వార్డ్ మెంబర్ మిట్ట స్వరూప, అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి టీచర్లు బీసు పద్మ, మారుజోడు విజయ,ఆయాలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

- **గ్రామ సభలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ఏప్రిల్ 02 (భారతశక్తి): ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని సమితి సింగారం గ్రామపంచాయితీలో ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక సందర్భంగా గ్రామసభను సర్పంచ్ కలబోయిన మాధవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం పాల్గొని ముందుగా జయ జయహే తెలంగాణ అంటూ తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమస్యలు ఏమైనా ఉంటే గ్రామ సభలో ప్రతి సమస్యకు పరిష్కారం అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల నుండి వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, చేయూత పెన్షన్, గృహజ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, కొత్త రేషన్ కార్డుల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై గ్రామ సభలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామస్తుల సమస్యలు




అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే పాయం దృష్టికి తీసుకురావడంతో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలతో మాట్లాడించారు. గ్రామ అభివృద్ధి పనులు, గ్రామంలో తాగునీరు, రహదారులు, విద్యుత్, విద్య, ఆరోగ్యం ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని పాయం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అద్దంకి నరేష్, ఇంఛార్జ్ ఎంపీడీఓ పల్నాటి వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ స్వర్ణ జ్యోతి లెనిన్, ఆర్ డబ్ల్యూఎస్ ఏ ఈ ఈ అరుంధతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, మాదాడి రాజేష్, రహీం పాషా, మానస, సిపిఎం నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ–గ్రామ సమస్యలపై వాడివేడిగా చర్చలు

* **గుమ్మడిదల మండల వ్యాప్తంగా గ్రామసభలు**
* **అన్నారం గ్రామ పంచాయతీ గత పది సంవత్సరాల చిట్టా పద్దులు కావాలి : కౌన్సిలర్ బెంబిడి సంజీవరెడ్డి**

గుమ్మడిదల మున్సిపల్, ఏప్రిల్ 02 (భారత శక్తి న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాసమస్యలపై గురువారం గ్రామసభలు, వార్డు సమావేశాలు నిర్వహించారు. మున్సిపాలిటీ కేంద్రంతో పాటు అన్నారం, బొంతపల్లి, వీరన్నగూడెం, దోమడుగు పట్టణాల్లో సమావేశాలు జరగగా, మండలంలోని నల్లవల్లి, కానుకుంట, మంభాపూర్, అనంతారం, రాంరెడ్డిబావి, వీరారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ప్రధానంగా తాగునీటి కొరత, పారిశుధ్య సమస్యలు, మౌలిక వసతుల లోపాలపై ప్రజలు వాడివేడిగా చర్చించారు. అన్నారం గ్రామంలో 261 సర్వే నంబర్ ప్రాంతం ఇందిరమ్మ కాలనీలో సరైన భూమి పత్రాలు లేకుండా ఇండ్ల నిర్మాణాలకు మున్సిపాలిటీ ఏర్పాటుకు ముందు జీపీ కార్యదర్శులు అనుమతులు ఇచ్చిన విషయంపై తీవ్ర చర్చ జరిగింది. 8వ వార్డు కౌన్సిలర్ బెంబిడి సంజీవరెడ్డి మాట్లాడుతూ



ప్రభుత్వ భూముల్లో ఇష్టానుసారంగా ఇచ్చిన ఇంటి నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల కాలంలో అప్పటి సర్పంచులు ప్రభుత్వ భూముల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని కొందరు అభిప్రాయపడ్డారు. అలాగే 261 సర్వే నంబర్లో పేద రైతులకు ఇచ్చిన ఎకరా భూముల పట్టాలకు పాసుపుస్తకాలు ఇవ్వకపోవడంతో పాటు ఆన్లైన్లో నమోదు లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి రెవెన్యూ అధికారులు హాజరుకాకపోవడాన్ని ప్రజలు తప్పుబట్టారు. మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల నిర్మాణాలకు విధిస్తున్న పన్నులను తగ్గించాలని కూడా డిమాండ్ చేశారు. బొంతపల్లిలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందడం లేదని, వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని బీఆర్ఎస్ నాయకుడు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో ప్రస్తావించారు.ఈ సందర్భంగా వార్డు అధికారులు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఇళ్లకు ఆరు నెలలకు ఒకసారి ఇంటి పన్నులు చెల్లించాలని, లేకపోతే బకాయి పన్నులపై వడ్డీ విధించబడుతుందని తెలిపారు.మండలంలోని గ్రామాల్లో ఎంపీడీవో ఉమాదేవి పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించగా, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రజలు తమ సమస్యలను వెల్లడించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలు కోరారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపాలిటీ చైర్మన్ కుమార్ గౌడ్, కమిషనర్ దశరథ్, కౌన్సిలర్లు పాల్గొనగా, గ్రామాల్లో సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఫకీర్ నాయక్ తండాలో విజయవంతంగా సాగిన గ్రామసభ

* **డి ఆర్ డి ఏ విజయలక్ష్మి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02(భారత శక్తి) : నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ఫకీర్ నాయక్ తండలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమం భాగంగా "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఏ విజయలక్ష్మి పాల్గొన్నారు. గ్రామంలోని మహిళలు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో హాజరై చురుకుగా పాల్గొన్నారు. గ్రామసభలో గ్రామ ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, గృహ నిర్మాణ పథకాలు వంటి అంశాలను గ్రామస్తులు ప్రస్తావించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న అన్ని ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన కుటుంబానికి చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎలాంటి అర్హులూ పథకాల నుంచి దూరంగా ఉండకూడదని, ఇంటింటికీ



వెళ్లి లబ్ధిదారులను గుర్తించి వారికి సేవలు అందించేందుకు కృషి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే గ్రామస్థుల నుంచి వచ్చిన వినతులను నమోదు చేసి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంచడం, పారదర్శకంగా అమలు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామసభలో పాల్గొన్న ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కలగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తే గ్రామాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో ప్రభుత్వం మధ్య సమన్వయం పెరుగుతూ, గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుబీర్ మండల ఏపీఓ హరిలాల్. గ్రామ సర్పంచ్. ఉప సర్పంచ్. వార్డు మెంబర్లు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- **అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం**
- **జిల్లా కలెక్టర్ అంకిత్**

భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 02 (భారతశక్తి): జిల్లాలో భూసంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూభారతి కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పెండింగ్ దరఖాస్తులపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుంచి భూ సమస్యలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి ప్రతి సమస్యను ప్రాధాన్యంగా పరిష్కరించాలని ఆదేశించారు.




ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను బీఎల్ఓల వారీగా, మండలాల వారీగా విభజించి సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని, ప్రతి బీఎల్ఓకు లక్ష్యాలను నిర్దేశించి సమయానికి పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జనగణనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, తహసీల్దారుల ఐడీ క్రియేషన్‌ను వేగవంతం చేయాలని, జనగణన పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు.

*** అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం***

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని, ఇసుక రీచ్‌ల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక రీచ్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఇప్పటి వరకు నమోదు చేసిన కేసుల వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పురోగతి, పెండింగ్ కోర్టు కేసులపై కూడా సమగ్ర సమాచారం కోరారు. వచ్చే వారంలో జిల్లాలోని అందరు తహసీల్దారులతో భూభారతి, ప్రజావాణి దరఖాస్తులు, ఎస్ఐఆర్ మ్యాపింగ్, జనగణన, భూసేకరణ తదితర అంశాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఇందుకు అవసరమైన పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, ఎన్నికల సూపరింటెంట్ రంగ ప్రసాద్, ఈ సెక్షన్ సూపరింటెంట్ స్వర్ణలత, ఏడి మైన్స్ దినేష్, భూసేకరణ అధికారి యాసిన్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

* **కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకున్న మల్‌రెడ్డి రాంరెడ్డి.**

ఎల్బీనగర్, ఏప్రిల్ 02 (భారత శక్తి) : హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఎల్బీనగర్ నియోజకవర్గవ్యాప్తంగా వేడుకలు అంబరాన్నంటాయి. రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి గురువారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ ఛైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ఈఓ లావణ్య మరియు ధర్మకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.

**రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు:**

వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ రాంరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి పథంలో పయనించాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లను ఆయన అడిగి తెలుసుకున్నారు.


**సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం:**

అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో రాంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలు చోట్ల ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణలో ఆయన స్వయంగా పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక వేడుకల్లో సేవా భావాన్ని చాటుకోవడం అభినందనీయమని ఆయన కొనియాడారు.

**పాల్గొన్న ప్రముఖులు**

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో: డివిజన్





అధ్యక్షులు: శ్రీపాల్ రెడ్డి, బద్దుల వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు: పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, సీనియర్ నాయకులు: బబ్బూరి ఆనంద్ గౌడ్, సునీల్, చంద్రశేఖర్, రమేష్, భానుచందర్, శ్రీను, రణధీర్ తదితరులు ఉన్నారు. నియోజకవర్గంలోని హనుమాన్ దేవాలయాలన్నీ భక్తుల జయజయధ్వానాలతో, హనుమాన్ చాలీసా పారాయణాలతో మార్మోగాయి.

## మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో
# నిందితుడికి ఐదేళ్ల జైలు

* **రూ. 50 వేల జరిమానా విధిస్తూ ఎల్బీనగర్ కోర్టు తీర్పు**
* **బాధితురాలికి మరో రూ. 50 వేల పరిహారం**



సరూర్ నగర్, ఏప్రిల్ 2 (భారత శక్తి) : మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన కేసులో నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష పడింది. ఈ మేరకు ఎల్బీనగర్‌లోని అత్యాచార మరియు పోక్సో కేసుల ప్రత్యేక కోర్టు గురువారం తీర్పునిచ్చింది. జైలు శిక్షతో పాటు నిందితుడికి రూ. 50,000 జరిమానా, బాధితురాలికి రూ. 50,000 పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

**కేసు నేపథ్యం:**

సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్‌కు చెందిన చింతపల్లి నవీన్ కుమార్ (23) కూలీ పనులు చేసుకునేవాడు. సెప్టెంబర్ 2023లో 10వ తరగతి చదువుతున్న 16 ఏళ్ల బాలిక తన సోదరి ఇంటి నుంచి హాస్టల్‌కు వెళ్తుండగా, నవీన్ ఆమెకు పరిచయమయ్యాడు. తన బైక్‌పై హాస్టల్‌లో దింపుతానని నమ్మించి బాలికతో పాటు ఆమె స్నేహితురాలిని తన ఇంటికి తీసుకెళ్లాడు. మూడు రోజుల పాటు వారిని అక్కడే ఉంచాడు. బాలిక చదువుతున్న పాఠశాల యాజమాన్యానికి ఫోన్ చేసి, తాను ఆమె బాబాయ్‌ని అని అబద్ధం చెప్పి తప్పుదోవ పట్టించాడు. అనంతరం సెప్టెంబర్ 6న వారిని వదిలిపెట్టగా, బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

**నేరం నిరూపణ:**

దర్యాప్తు అధికారులు సేకరించిన సాక్ష్యాధారాల ఆధారంగా నిందితుడు నవీన్ కుమార్ నేరం చేసినట్లు రుజువు కావడంతో కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది.

**అధికారుల అభినందన:**

ఈ కేసులో పక్కాగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఎస్సై జె. గణేష్ బాబు, ప్రస్తుత ఎస్సై పి. మాధవ రావులను సరూర్ నగర్ ఇన్‌స్పెక్టర్ ఎన్. శ్రీశైలం ఇతర ఉన్నతాధికారులు అభినందించారు.

# ఘనంగా ప్రకృతి వైద్య నిపుణులు అనిల్ కుమార్ పుట్టినరోజు

* **సాయి సంజీవని క్లినిక్‌లో వేడుకలు**

గడ్డి అన్నారం, ఏప్రిల్ 2 (భారత శక్తి) : గడ్డి అన్నారం డివిజన్ కమలానగర్‌లోని సాయి సంజీవని నేచర్ క్యూర్ క్లినిక్‌లో ప్రకృతి వైద్య నిపుణులు అనిల్ కుమార్ (B.N.Y.S, D.A.C) పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్లినిక్‌కు చికిత్స కోసం వచ్చే రోగులు, సన్నిహితులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

**వైద్య సేవలకు ప్రశంసలు**

ప్రకృతి వైద్య రంగంలో విశేష అనుభవం ఉన్న అనిల్ కుమార్.. అనేక మందికి సహజ పద్ధతుల్లో ఆరోగ్యాన్ని అందిస్తూ గుర్తింపు పొందారు. కేవలం మందులతోనే కాకుండా యోగాసనాల ద్వారా వ్యాధులను నయం చేయడంలో ఆయన చూపిస్తున్న కృషి అభినందనీయమని పలువురు ఈ సందర్భంగా కొనియాడారు.




**సత్కార కార్యక్రమం:**

వేడుకల్లో భాగంగా అనిల్ కుమార్ కేక్ కట్ చేశారు. అనంతరం రోగులు, యోగా సాధకులు ఆయనను పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ యోగా సాధకులు చిదర నాగేందర్, విశ్వనాథ్, ఆంజనేయులు, వెంకటేశ్వర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్‌కు అండగా ఉంటాం

: **మంత్రి దామోదర్ రాజనర్సింహ**
* **ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని శివంత్ రెడ్డి వినతి.**
* **సానుకూలంగా స్పందించిన మంత్రి.**



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2 (భారతశక్తి) : మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్చార్జి శివంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి జరుగుతున్న కృషిని మంత్రికి వివరించారు.

**కార్యకర్తలకు భరోసా కల్పించాలి**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల్లో యువజన కాంగ్రెస్ సభ్యులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని శివంత్ రెడ్డి కోరారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని, తద్వారా వారిలో నూతనోత్తేజం నింపవచ్చని విన్నవించారు. జిల్లాలో యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**మంత్రి సానుకూలత:**

శివంత్ రెడ్డి విజ్ఞప్తిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. పార్టీ పటిష్టత కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, యువజన కాంగ్రెస్ నాయకత్వానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# విశ్వనగరానికి 'దోమ'పోటు!



* **నగర బ్రాండ్ ఇమేజ్‌కు గ్రహణం.. పాలకుల నిర్లక్ష్యంపై సుధీర్‌రెడ్డి వినూత్న నిరసన**

హైదరాబాద్, మార్చి 2 (భారత శక్తి): ఒకవైపు ఆకాశాన్ని తాకే భవనాలు.. మరోవైపు అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో 'విశ్వనగరం'గా వెలుగొందుతున్న హైదరాబాద్‌కు ఇప్పుడు 'దోమ'పోటు తగులుతోంది. నగరం తన అస్తిత్వాన్ని చాటుకుంటున్న వేళ.. అపారిశుద్ధ్యం, దోమల ముసురు భాగ్యనగరాన్ని వెక్కిరిస్తున్నాయి. నగర నిర్వహణను గాలికొదిలేసిన పాలకుల తీరుపై ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా చేపట్టిన వినూత్న నిరసన ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.

**దోమతెర ధరించి.. ఫాగింగ్ మెషిన్‌తో!**

ప్రభుత్వ యంత్రాంగం నిద్రమత్తును వదిలించేందుకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఒక విలక్షణ మార్గాన్ని ఎంచుకున్నారు. గురువారం ఆయన శాసనసభకు వస్తూ తన వెంట దోమతెరను, ఫాగింగ్ యంత్రాన్ని తీసుకురావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఒంటికి దోమతెర చుట్టుకుని, ఫాగింగ్ మెషిన్ పట్టుకుని అసెంబ్లీలోకి వెళ్లేందుకు ఆయన ప్రయత్నించగా.. మార్షల్స్ అడ్డుకున్నారు. ఈ క్రమంలో అక్కడ కాసేపు ఉత్కంఠ నెలకొంది. నిబంధనల సాకుతో లోపలికి అనుమతించకపోవడంతో అసెంబ్లీ ప్రాంగణంలోనే ఆయన తన నిరసనను కొనసాగించారు.

**కునారిల్లుతున్న నగర ప్రతిష్ఠ**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు

* **ఆయన లేవనెత్తిన కీలక అంశాలివే:**

>> మచ్చుకైనా లేని ఫాగింగ్: నగరంలోని బస్తీలు, కాలనీల్లో గత కొంతకాలంగా దోమల నివారణ చర్యలు మచ్చుకైనా కనిపించడం లేదు. మురుగు కాలువల్లో పూడికతీత లేక, దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు నరకం చూస్తున్నారు.

>> పడకేసిన పారిశుద్ధ్యం: జీహెచ్ఎంసీ అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణను విస్మరించారు. నిర్వహణ లోపంతో నగరం అపరిశుభ్రతకు నిలయంగా మారుతోంది.

>> ప్రజల ప్రాణాలతో చెలగాటం: దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు విజృంభిస్తున్నా ప్రభుత్వం కంటితుడుపు చర్యలతోనే సరిపెడుతోంది.

**సత్వర చర్యలే పరిష్కారం:**

కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు పరుగులెత్తించాలని సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నగరాన్ని దోమల నుంచి విముక్తి చేయకపోతే.. ప్రజల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, హైదరాబాద్‌కు ఉన్న అంతర్జాతీయ గుర్తింపు మసకబారుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు వెంటనే సమీక్ష నిర్వహించి నిధులు విడుదల చేయాలని కోరారు.

# అమీన్‌పూర్‌లో రూ. 47 కోట్ల పార్కు స్థలాల రక్షణ

* **కబ్జా కోరల నుంచి కాపాడిన హైడ్రా.. 5797 గజాల చుట్టూ ఫెన్సింగ్**









అమీన్‌పూర్, ఏప్రిల్ 02 (భారత శక్తి ): సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పరిధిలో కబ్జా ముప్పు పొంచి ఉన్న రెండు పార్కు స్థలాలను హైడ్రా అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 5,797 గజాల విస్తీర్ణం కలిగిన ఈ స్థలాల విలువ సుమారు రూ. 47 కోట్లు ఉంటుందని అంచనా.

**అసలేం జరిగిందంటే?**

అమీన్‌పూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 152, 153లలో గతంలో శ్రీ వెంకటరమణ కాలనీ పేరిట 15 ఎకరాల్లో 144 ప్లాట్లతో లేఅవుట్ వేశారు. అప్పట్లో మునోత్ ప్రైవేట్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా ఉన్న పవర్ లాల్ దీనికి హుడా (HUDA) అనుమతి పొందారు. అయితే 2012లో బాధ్యతలు చేపట్టిన మహాకుమార్ జైన్.. ఇందులో 7 ఎకరాలను వ్యవసాయ భూమిగా పేర్కొంటూ ఇతరులకు విక్రయించారు. ఈ 7 ఎకరాల వ్యవహారం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది.

**ప్రజావాణి ఫిర్యాదుతో కదలిక**

ఈ వివాదాన్ని ఆసరాగా చేసుకుని మిగిలిన 8 ఎకరాల లేఅవుట్‌లోని పార్కు స్థలాలను కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెంకటరమణ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు హైడ్రా 'ప్రజావాణి'లో ఫిర్యాదు చేశారు. లేఅవుట్ నిబంధనల ప్రకారం కేటాయించిన 4960 గజాల ఒక పార్కు, 837 గజాల మరో పార్కును కాపాడాలని కోరారు.

**రంగంలోకి హైడ్రా అధికారులు:**

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఇతర శాఖల అధికారులతో కలిసి పాత లేఅవుట్ రికార్డులను పరిశీలించి పార్కు స్థలాలను గుర్తించారు. అనంతరం ఆ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఇవి 'పార్కు స్థలాలు' అని తెలిపే బోర్డులను పాతారు. అన్యాక్రాంతం కాకుండా విలువైన ప్రభుత్వ భూమిని కాపాడటంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక : మంత్రి సీతక్క




ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02( భారత శక్తి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో ప్రజాపాలన సభలు నిర్వహించారు. మొదట తెలంగాణ రాష్ట్ర గీతాలాపన అనంతరం సీఎం సందేశాన్ని చదివి వినిపించారు.ఈ కార్యక్రమానికి 6 వ వార్డులో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధికోసం అన్ని రంగాలలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కృషిచేస్తున్నారని ప్రతీ ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రేగ కళ్యాణి,మున్సిపాలిటీ ఛైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి,మున్సిపాలిటీ కమీషనర్ రమేష్, కౌన్సిలర్లు ,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హార్మ్యూజ్ సెగ నుంచి భారత్‌కు విముక్తి.. ఇరాన్ అభయం!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 02 (భారత శక్తి) : ఇజ్రాయెల్, అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలకమైన హార్మ్యూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఆంక్షలు విధించిన ఇరాన్.. భారత్‌కు కీలక హామీ ఇచ్చింది. "భారత మిత్రులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు సురక్షితంగా ఉన్నారు" అని భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం గురువారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించింది. ఈ భరోసాతో భారత్ కాస్త ఊపిరి పీల్చుకుంది. ప్రపంచంలోని 20 శాతం ఇంధన రవాణా జరిగే హార్మ్యూజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలో ఉంది. ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్, అమెరికాతో వివాదం మొదలైనప్పటి నుంచి ఇరాన్ ఈ మార్గంలో రాకపోకలను దాదాపు నిలిపివేసింది. అయితే భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్థాన్ వంటి స్నేహపూర్వక దేశాల నౌకలను మాత్రమే అనుమతిస్తున్నట్లు ఇరాన్ స్పష్టం చేసింది. ఈ దిగ్బంధనం వల్ల భారత్ సహా పలు దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే 8 భారత నౌకలు హార్మ్యూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. వీటిలో BW TYR, BW ELM అనే రెండు ఎల్‌పీజీ క్యారియర్లు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 94,000 టన్నుల ఎల్‌పీజీ భారత్‌కు చేరింది. అయితే, భారత్‌కు రావాల్సిన ఎల్‌పీజీ, ముడిచమురు, ఎల్ఎన్‌జీతో కూడిన మరో 19 నౌకలు ఇంకా అక్కడే చిక్కుకుపోయాయని అధికారులు తెలిపారు. ఇటీవల జరిగిన మంత్రిత్వ శాఖల సమావేశంలో షిప్పింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఈ వివరాలు వెల్లడించారు. చిక్కుకున్న నౌకల్లో భారత్‌కు చెందినవి 9 ఉండగా, విదేశీ జెండాలతో భారత్‌కు వస్తున్నవి 10 ఉన్నాయని ఆయన వివరించారు. ఈ సంక్షోభం కారణంగా మొత్తం 500 నౌకలు జలసంధిలో నిలిచిపోయినట్లు సమాచారం.

## దేశాన్ని మళ్లీ నిర్మిద్దాం ఖమేనీ పిలుపు..

టెహ్రాన్, ఏప్రిల్ 02: అమెరికా జాయినిస్ట్ (అమెరికా, ఇజ్రాయిల్) శక్తులు ఎలాంటి రెచ్చగొట్టే చర్యలు లేకుండానే దాడులు చేసి విధ్వంసం సృష్టించాయని, ఈ దాడిలో ధ్వంసమైన మౌలిక సదుపాయాలను పునరుద్ధరించి దేశాన్ని పునర్నిర్మించేందుకు దేశవ్యాప్తంగా కృషి చేయాలని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ పిలుపునిచ్చారు. ఇస్లామిక్ రిపబ్లిక్ డే, జాతీయ ప్రకృతి దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆయన ఈ సందేశం ఇచ్చినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ ప్రెస్ టీవీ ఒక కథనంలో వెల్లడించింది. ఇటీవలి ఘర్షణల తర్వాత దేశ భవిష్యత్ శ్రేయస్సు కోసం జాతీయ ప్రయత్నాలు సాగాలని ఆయన స్పష్టం చేశారు. దివంగత అయతొల్లా అలీ ఖమేనీ కుమారుడైన మొజ్తబా ఖమేనీ, శత్రువుల దాడులు కేవలం ప్రజలనే కాకుండా దేశ భూభాగాన్ని, సహజ పర్యావరణాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "క్రూరమైన అమెరికా, జాయినిస్ట్ శత్రువులు తమ అనాగరిక చర్యలలో ఎలాంటి మానవ, నైతిక పరిమితులు పాటించడం లేదు. ఇలాంటి సమయంలో దేశం అంతర్గత అభివృద్ధిపై దృష్టి పెట్టాలి" అని ఆయన వ్యాఖ్యానించినట్లు ప్రెస్ టీవీ పేర్కొంది. ఇరాన్ ఉజ్వల భవిష్యత్తు కోసం చేపట్టే ప్రతి ప్రయత్నం ఎంతో విలువైందని, అవసరమని ఆయన నొక్కిచెప్పారు. ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆయన తన సందేశంలో నివాళులర్పించారు. ముఖ్యంగా దేశంలోని దక్షిణ నగరమైన మినాబ్‌లోని ఒక బాలికల పాఠశాలపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 186 మంది విద్యార్థినులు మరణించినట్లు ప్రెస్ టీవీ నివేదించింది. "పిల్లలను చంపే రాక్షస అమెరికా, జాయినిస్ట్ దుర్మార్గులు పాఠశాలలోని పసిమొగ్గలను కిరాతకంగా బలిగొన్నారు" అని ఖమేనీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో ఐప్యాక్ కార్యాలయాలపై ఈడీ దాడులు

హైదరాబాద్, ఏప్రిల్ 02 (భారత శక్తి) : పశ్చిమ బెంగాల్‌లో బొగ్గు స్మగ్లింగ్ కేసుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ప్రముఖ రాజకీయ కన్సల్టెన్సీ ఐప్యాక్ కార్యాలయాల్లో సోదాలు చేపట్టింది. హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీలోని ఐప్యాక్ కార్యాలయాల్లో ఏకకాలంలో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ప్రశాంత్ కిషోర్‌కు చెందిన ఐప్యాక్ ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తోంది. ఐప్యాక్ కన్సల్టెన్సీ డైరెక్టర్లలో ఒకరైన రిషిరాజ్ సింగ్‌కు చెందిన ప్రాంగణంపై కూడా దర్యాప్తు సంస్థ దృష్టి సారించింది. బొగ్గు స్మగ్లింగ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కొంతకాలంగా సోదాలు జరుగుతున్నాయి. గతంలో బెంగాల్‌లోని ఐప్యాక్ కార్యాలయాలు, ఐప్యాక్ అధినేత ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహించింది. నాడు సోదాల సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వయంగా అక్కడకు వచ్చి, మీడియా ఎదుటే ఫైళ్లతో వెళ్తూ కనిపించడం చర్చకు దారితీసింది. సోదాల సమయంలో బెంగాల్ ప్రభుత్వం నుంచి ఆటంకాలు ఎదురయ్యాయని ఈడీ అప్పుడు ఆరోపించింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. మరోవైపు, మమతా బెనర్జీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరోపణలను ఖండించింది. సోదాల పేరుతో ఈడీ తన పరిధిని ఉల్లంఘించిందని ఆరోపించారు.

## చంద్రుడి వద్దకు ఐఫోన్లతో వ్యోమగాములు – నాసా చరిత్రాత్మక నిర్ణయం

ఫ్లోరిడా, ఏప్రిల్ 2 : అంతరిక్ష ప్రయోగాల్లో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) మరో చారిత్రక మార్పుకు శ్రీకారం చుట్టింది. చరిత్రలో తొలిసారిగా, లోతైన అంతరిక్షంలోకి (డీప్ స్పేస్) వెళ్తున్న తమ వ్యోమగాములకు వ్యక్తిగత ఐఫోన్లు తీసుకువెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం నింగిలోకి దూసుకెళ్లిన ఆర్టెమిస్ 2 మిషన్‌లో ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ మిషన్ ద్వారా మానవసహిత యాత్ర 50 ఏళ్లకు పైగా విరామం తర్వాత చంద్రుడి సమీపంలోకి వెళ్తోంది. రీడ్ వైస్‌మన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, జెరెమీ హాన్సెన్‌లతో కూడిన నలుగురు వ్యోమగాముల బృందం, ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో 10 రోజుల పాటు చంద్రుడి చుట్టూ ప్రయాణించి తిరిగి రానుంది. ఈ ప్రయాణంలో తమ వ్యక్తిగత క్షణాలను, అద్భుతమైన దృశ్యాలను బంధించేందుకు వీరికి ఐఫోన్లను ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించారు. వ్యోమగాములు వినియోగించే పరికరాలను ఆధునికీకరించే ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాసా అడ్మినిస్ట్రేటర్ జారెడ్ ఐజాక్‌మన్ ఈ ఏడాది ఆరంభంలో ప్రకటించారు. "మా వ్యోమగాములు తమ కుటుంబం కోసం ప్రత్యేక క్షణాలను బంధించుకోవడానికి, ప్రపంచంతో స్ఫూర్తిదాయకమైన చిత్రాలు, వీడియోలను పంచుకోవడానికి అవసరమైన సాధనాలను అందిస్తున్నాం" అని ఆయన గతంలో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. అయితే, అంతరిక్ష నౌకలోని వ్యవస్థలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు, డీప్ స్పేస్ ప్రయాణంలో ఈ ఫోన్లను పూర్తిగా 'ఏరోప్లేన్ మోడ్'లోనే ఉంచుతారు. అంటే ఇవి కేవలం హై ఎండ్ కెమెరాలుగా మాత్రమే పనిచేస్తాయి. ప్రయాణ సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS) మీదుగా వెళ్తున్నప్పుడు, అక్కడి వైఫైకి కనెక్ట్ అయి ఫొటోలు, ఈమెయిల్స్ పంపే అవకాశం ఉంటుంది. కానీ, వాయిస్ కాల్స్ చేసుకోవడం మాత్రం సాధ్యం కాదు. ఈ యాత్రలో వ్యోమగాములు చంద్రుడి ఉపరితలానికి సంబంధించిన లైవ్ చిత్రాలను తీయడంతో పాటు ఇంతకుముందు మానవ కంటికి కనిపించని కొన్ని ప్రదేశాలను గమనించనున్నారు. అలాగే, లోతైన అంతరిక్షం నుంచి పాక్షిక సూర్యగ్రహణాన్ని కూడా వీక్షించనున్నారు

## అమెరికాలో 'సికాడా' కలకలం: భారత్‌కు పొంచి ఉన్న ముప్పు?

అమెరికా, ఏప్రిల్ 02 :ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి ప్రభావం తగ్గుముఖం పట్టిందని భావిస్తున్న తరుణంలో మరో కొత్త సబ్‌వేరియంట్ కలకలం రేపుతోంది. ఒమిక్రాన్ కుటుంబానికి చెందిన BA.3.2 అనే ఈ వేరియంట్‌కు 'సికాడా' అని పేరు పెట్టారు. ప్రస్తుతం ఈ వేరియంట్ అమెరికాలో వేగంగా వ్యాప్తి చెందుతోంది. ఇప్పటివరకు అమెరికాలోని 29 రాష్ట్రాల్లో దీని ఉనికిని గుర్తించారు. తొలిసారిగా 2024 చివర్లో దక్షిణాఫ్రికాలో వెలుగుచూసిన ఈ వేరియంట్, క్రమంగా 23 దేశాలకు పాకింది.

**ఏమిటీ 'సికాడా' వేరియంట్?**

గతంలో 2022లో కనిపించిన BA.3 వేరియంట్ నుంచే 'సికాడా' పుట్టుకొచ్చింది. చాలాకాలం పాటు ఎలాంటి ఉనికి లేకుండా ఉండి, హఠాత్తుగా మళ్లీ తెరపైకి రావడంతో దీనికి ఈ పేరు పెట్టారు. దీని స్పైక్ ప్రోటీన్‌లో సుమారు 70 నుంచి 75 కొత్త మ్యూటేషన్లు ఉండటం శాస్త్రవేత్తలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ మార్పుల వల్ల గతంలో వచ్చిన ఇన్ఫెక్షన్ లేదా వ్యాక్సినేషన్ ద్వారా లభించిన రోగనిరోధక శక్తిని ఏమార్చే సామర్థ్యం దీనికి ఉండవచ్చని అమెరికా సీడీసీ పేర్కొంది. అయినప్పటికీ, ఇది తీవ్రమైన అనారోగ్యానికి కారణమవుతుందనడానికి ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) దీనిని 'వేరియంట్ అండర్ మానిటరింగ్' జాబితాలో చేర్చి, నిశితంగా గమనిస్తోంది.

**లక్షణాలు, వ్యాక్సిన్ ప్రభావం**

'సికాడా' లక్షణాలు చాలావరకు పాత ఒమిక్రాన్ వేరియంట్లను పోలి ఉన్నాయి. గొంతు నొప్పి, జ్వరం, దగ్గు, అలసట, తలనొప్పి, ముక్కు దిబ్బడ వంటివి ప్రధాన లక్షణాలుగా ఉన్నాయి. కొందరిలో వికారం, వాంతులు, విరేచనాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రస్తుత వ్యాక్సిన్లు JN.1, LP.8.1 వేరియంట్ల కోసం రూపొందించినప్పటికీ, 'సికాడా' సోకినా తీవ్రమైన వ్యాధి బారిన పడకుండా, మరణం ముప్పు నుంచి వ్యాక్సిన్లు బలమైన రక్షణ కల్పిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు.

**భారత్‌లో ఆందోళన అవసరం లేదు**

ప్రస్తుతానికి భారత్‌లో 'సికాడా' వేరియంట్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. దేశంలో ఈ వేరియంట్ కారణంగా కేసుల పెరుగుదల ఎక్కడా నమోదు కాలేదు. ప్రపంచవ్యాప్తంగా నమోదైన కేసులు కూడా స్వల్ప లక్షణాలతోనే ఉన్నాయని, సాధారణ చికిత్సతోనే కోలుకుంటున్నారని నివేదికలు చెబుతున్నాయి. అందువల్ల, ప్రజలు భయాందోళనలకు గురికావద్దని నిపుణులు సూచిస్తున్నారు.

## రేవంత్ సర్కార్ తీపి కబురు: రాష్ట్రంలో 2 లక్షల కొత్త పెన్షన్లు!

హైదరాబాద్, ఏప్రిల్ 02 (భారత శక్తి) : తెలంగాణలో కొత్త పెన్షన్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మందికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 202627 వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లను కేటాయించడంతో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు రంగం సిద్ధమైంది. అయితే, ఇప్పటికే పేరుకుపోయిన లక్షలాది దరఖాస్తుల నుంచి అర్హులను గుర్తించడం అధికారులకు పెను సవాల్‌గా మారనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో 42.23 లక్షల మంది నెలనెలా చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, హెచ్‌ఐవీ, బోదకాలు బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. దివ్యాంగులకు మాత్రం పెన్షన్‌ను రూ.4,016గా ఇస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో 2 లక్షల మంది కొత్తగా చేరనున్నారు. గత మూడేళ్లుగా బోదకాలు, డయాలసిస్ బాధితులకు తప్ప కొత్తగా ఎలాంటి పెన్షన్లు మంజూరు కాకపోవడంతో అర్హులైన వారు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షలకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి చేరి పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల బడ్జెట్‌లో కొత్త పెన్షన్ల ప్రకటన వెలువడిన తర్వాత, ఫిబ్రవరి 20 నుంచి ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు, గురువారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో కూడా భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఆమోదించినవి 2 లక్షల పెన్షన్లు కాగా, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య 12 లక్షలు దాటింది. వీటిలో వృద్ధాప్య పింఛన్ కోసం 4 లక్షలు, వితంతు, ఒంటరి మహిళల కోటాలో 3.5 లక్షలు, గీత, చేనేత కార్మికుల విభాగంలో 3 లక్షలు, దివ్యాంగుల పింఛన్‌కు 72 వేల దరఖాస్తులు ఉన్నాయి. ఈ భారీ సంఖ్య నుంచి కేవలం 2 లక్షల మంది అత్యంత అర్హులను ఎంపిక చేసేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరలోనే పటిష్టమైన వడపోత కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారింది.

## కిషన్ రెడ్డికి రేవంత్ డైరెక్షన్.. హరీశ్ రావు ట్వీట్ వైరల్

హైదరాబాద్,ఏప్రిల్ 02(భారత శక్తి):కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు రాజ్యసభలో ఆయన పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయటపెట్టుకున్నారని విమర్శించారు. సభలో పలికింది కిషన్ రెడ్డే కానీ పలికించింది రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి అని ఆరోపించారు. నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు, తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహం కూడా అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బిజెపి ప్రభుత్వమే అన్నారు. ఈ పాపంలో కిషన్ రెడ్డి పాత్ర కూడా ఉందని అన్నారు. ఉద్యమం సమయంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి, మీరు చేసిన ద్రోహాన్ని ఎండగట్టిన విషయాన్ని మరిచిపోయారా అని కిషన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి ఈరోజు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని ధ్వజమెత్తారు. ఇది వారి కుట్రకు నిదర్శనమని విమర్శించారు.

*** రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి ప్రస్తావించారు**

కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే ఈరోజు కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బీజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని ఆరోపించారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా? అని నిలదీశారు. 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? ఈరోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధమో కిషన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం వచ్చేందుకు మీకు దమ్ముందా? అని సవాల్ చేశారు. మీరు క్యాబినెట్ మంత్రిగా ఉండి, ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా? అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని దుయ్యబట్టారు. మీ బీజేపీ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదార్లు, ప్రాజెక్టులకు మీ సొంత పైసలు ఖర్చు పెడుతున్నారా? అని ప్రశ్నించారు. ఆ పైసలు దుబాయ్‌లో ముద్రిస్తున్నారా? లేక మీ జేబుల్లో నుండి ఖర్చు చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం వల్ల ఉపయోగంలేదని కిషన్ రెడ్డి గొంతు చించుకున్నారని ఆరోపించారు. కానీ గతంలో బీజేపీ ప్రభుత్వ పెద్దలు నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధమా లేక అవివేకమా అని ప్రశ్నించారు.నిన్నగాక మొన్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' రిపోర్ట్ ప్రకారం, "2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం ఉంది.

## ఇక అమరావతికి తిరుగులేదు..

అమరావతి, ఏప్రిల్ 02(భారత శక్తి): రాజ్యసభలో గురువారం అమరావతి బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రక, నిర్వచనాత్మక ఘట్టమని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. అమరావతికి తిరుగులేదని, అది ఆంధ్రప్రదేశ్ హృదయమని, భవిష్యత్తులో దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026 పార్లమెంట్ ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం ద్వారా ప్రజల సమష్టి ఆకాంక్షలకు జాతీయ స్థాయిలో బలమైన గొంతుక లభించిందని చంద్రబాబు పేర్కొన్నారు. "రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ అనేక సవాళ్లు, అనిశ్చితులను ఎదుర్కొంది. ఈ క్లిష్ట సమయంలో అమరావతి రైతులు చేసిన అసమానమైన త్యాగం, చూపిన విశ్వాసం, కనబరిచిన ధైర్యమే ఈ కలను సజీవంగా నిలిపాయి. ఈ చారిత్రక విజయం వారికే అంకితం," అని ఆయన అన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న స్థిరత్వం లభించిందని, ప్రతి పౌరుడికి సాధికారత, ఆత్మవిశ్వాసం, ప్రగతితో కూడిన కొత్త శకానికి నాంది పలికిందని తెలిపారు. "అమరావతి రాజధాని హోదా ఇప్పుడు ఎలాంటి సందేహాలకు, చర్చలకు, మార్పులకు తావులేకుండా పటిష్టంగా స్థిరపడింది" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఆకాంక్షలకు అండగా నిలిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చంద్రబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 2015 అక్టోబర్ 22న అమరావతికి శంకుస్థాపన చేసిన నాటి నుంచి, 2025 మే 2న దాని పురోగతికి పునరుజ్జీవం పోసే వరకు ప్రతి కీలక దశలోనూ ప్రధాని మోదీ అమరావతికి అండగా నిలిచారని కొనియాడారు. ఈ బిల్లు ముందుకు సాగడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. విభేదాలను పక్కనపెట్టి అమరావతిని ఏకైక 'ప్రజా రాజధాని'గా పునరుద్ఘాటించిన అన్ని పార్టీలు, పార్లమెంట్ సభ్యులకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.


## పొరుగుదేశం తోకజాడిస్తే ఊరుకోం

ఢిల్లీ, ఏప్రిల్ 02(భారత శక్తి): పశ్చిమాసియాలో యుద్ధం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో, పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకుని భారత్‌పై అనాలోచిత ఆలోచన చేస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని అన్నారు. కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండా పరోక్షంగా హెచ్చరించారు. పొరుగుదేశం ఉగ్రవాద చర్యలకు గతంలో ధీటుగా బదులిచ్చామని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడితే ఊహించనిరీతిలో భారత్ స్పందిస్తుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని కూడా ఆసక్తికర వ్యాఖ్య చేశారు. యూరి దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గామ్ దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్రవాద చర్యలపై భారత్ ఎప్పటికప్పుడు తీవ్రంగా స్పందించిందని తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ నెలలో పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడి జరిగి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# కట్టర్ బీజేపీ కార్యకర్తలు... కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

* **స్థానిక నేతల అహంకార ధోరణి...పార్టీ మారిన బీజేపీ నాయకులు**

ఎల్బీనగర్, ఏప్రిల్ 02 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణపురం డివిజన్ లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం రెండు కండ్లుగా భావించి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందు వెళుతున్న సదర్భంగా ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఇరువురి ఆధ్వర్యంలో, మాజీ శాసన సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీ ఆర్కే పురం డివిజన్ ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, మాజీ వార్డ్ సభ్యుడు గుణగంటి రమేష్ గౌడ్, ఎన్టీఆర్ నగర్ ఫేజ్ II అధ్యక్షుడు కర్రే రవి లకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి హృదయ పూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సామాన్యుడికి అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నేతలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ వైపు వస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ నాయకత్వంపై నమ్మకం



కోల్పోయి, బీజేపీ నేతల అహంకార ధోరణి తట్టుకోలేక, ఎన్నెండ్లు కష్టపడ్డా ఎదుగుదల లేక, విసిగిపోయి ఆ పార్టీలోని క్రియాశీలక నాయకులు బయటకు వస్తున్నారని, రాబోయే రోజుల్లో మహేశ్వరంలో బీజేపీ నామరూపాలు లేకుండా పోతుందని వారు విమర్శించారు. పార్టీలో చేరిన వారికి సరైన గుర్తింపునిస్తామని, ప్రతీ కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. అందరం కలిసికట్టుగా పనిచేసి మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి లింగస్వామి గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, పగడాల ఎల్లయ్య, రాజు నాయక్, వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వర్ యాదవ్, దుబ్బాక శేఖర్, యాదవ రెడ్డి, అక్బర్, శేఖర్ ముదిరాజ్, అల్లేటి కిరణ్, మహమ్మద్, భూపాల్ రెడ్డి, షఫీ, పాషా పటేల్, నబీ, సమ్మద్, రేణుక, మాధవి, ఈశ్వరమ్మ, పార్వతమ్మ, లావణ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## పవన పుత్రుడి దీవెనలు అందరిపై ఉండాలి

**: చిలుక ఉపేందర్ రెడ్డి**

ఎల్బీనగర్, ఏప్రిల్ 02 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని హనుమాన్ జన్మోత్సవ (విజయోత్సవం), సందర్భంగా శ్రీ రామకృష్ణాపురం ఐటీడీఈఎస్ కోపరేటివ్ సొసైటీ శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం(దేవాదాయ ధర్మాదాయ శాఖ)లో స్వామివారికి ప్రత్యేకమైన తమలపాకుల మాలతో అలంకరణ చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వదించారు. దేవాలయ కమిటీ డైరెక్టర్ సాయి కుమార్ మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, ముప్పిడి లింగ స్వామి గౌడ్, పెద్దపూర సైదులు, వినయ్, వసుదేవుల నాగేష్, కాళిదాసు, రాధ, అర్చన, నాగమణి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### బడంగ్‌పేట్ డిప్యూటీ కమిషనర్‌గా

## సమ్మయ్య బాధ్యతల స్వీకరణ

బడంగ్‌పేట్, ఏప్రిల్ 2 (భారత శక్తి) : బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్కిల్ 16 నూతన డిప్యూటీ కమిషనర్‌గా వి.సమ్మయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో పౌర సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆస్తి పన్ను వసూళ్లలో భాగంగా 'ఎర్లీ బర్డ్' పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పారిశుధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చూస్తామని సమ్మయ్య తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా అందజేయవచ్చని, వాటిని



సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా క్రమశిక్షణతో పనిచేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.




### కేబీఆర్ పార్కు

## ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలి

* **క్షేత్రస్థాయిలో పురోగతిని పరిశీలించిన పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి**

హైదరాబాద్, ఏప్రిల్ 2 (భారత శక్తి) : నగరంలోని కేబీఆర్ పార్కు పరిసరాల్లో చేపట్టిన ఫ్లైఓవర్ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, చీఫ్ ఇంజినీర్ సహదేవ్ రత్నాకర్‌తో కలిసి ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, రోడ్ నంబర్ 45 వరకు పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు: ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారం: జూబ్లీహిల్స్ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులను శాశ్వతంగా తొలగించేందుకు ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టిందని, దీనిని గడువులోగా పూర్తి చేసేలా పక్కా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. వారంతపు సమీక్ష: పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు ప్రతి వారం సమీక్ష నిర్వహించి, ఎదురయ్యే ఆటంకాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అదనపు వనరులు: నిర్మాణ పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా మెగా (MEIL) సంస్థ మరిన్ని యంత్రాలను, అదనపు సిబ్బందిని కేటాయించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో ప్రాజెక్ట్స్ విభాగానికి చెందిన ఈఈ, డీఈఈ, ఏఈఈ అధికారులు మరియు నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప్పల్ స్టేడియం ఖాకీ పహారా!

* **ఐపీఎల్ మ్యాచ్‌ల కోసం పటిష్ట బందోబస్తు**
* **2 వేల మంది పోలీసులతో నిఘా.. 430 సీసీ కెమెరాల మానిటరింగ్**
* **ఇయ్యాల్టి నుంచి ట్రాఫిక్ ఆంక్షలు.. స్టేడియంలోకి ఆ వస్తువులొద్దు!**

హైదరాబాద్, ఏప్రిల్ 2 (భారత శక్తి): సిటీలో క్రికెట్ జాతర షురూ కానుంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఐపీఎల్ 2026 మ్యాచ్‌ల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏప్రిల్ 05 నుంచి మే 22 వరకు జరిగే ఈ పోరులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మల్కాజిగిరి పోలీసులు స్టేడియాన్ని తమ గుప్పిట్లోకి తీసుకున్నారు. సుమారు 39 వేల మంది ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉండటంతో భద్రతను కట్టుదిట్టం చేశారు.

**2 వేల మందితో బందోబస్తు:**

మ్యాచ్‌ల కోసం సుమారు 2,000 మంది పోలీస్ సిబ్బందిని రంగంలోకి దించారు. లా అండ్ ఆర్డర్ నుంచి 750 మంది, ట్రాఫిక్ విభాగం నుంచి 300 మందితో పాటు టీఎస్ఎస్‌పీ, ఏఆర్ ఫోర్స్ బలగాలు విధుల్లో ఉండనున్నాయి. 20 మౌంటెడ్ పోలీస్ (గుర్రపు స్వారీ) టీమ్స్, 10 వజ్ర వాహనాలు సిద్ధంగా ఉంచారు. స్టేడియం లోపల, బయట కలిపి 430 సీసీ కెమెరాలతో జాయింట్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం నిఘా పెట్టనున్నారు. గేట్ నెం.1 నుంచి కేవలం ప్లేయర్లను మాత్రమే అనుమతిస్తారు.







**ఈ వస్తువులతో వస్తే నో ఎంట్రీ!**

స్టేడియంలోకి వచ్చే ప్రేక్షకులపై పోలీసులు పలు ఆంక్షలు విధించారు. తనిఖీల్లో భాగంగా ప్రతి ఒక్కరి మొబైల్ ఫోన్లను మొబైల్ టెక్నీషియన్లు చెక్ చేస్తారు.

* నిషేధిత వస్తువులు: ల్యాప్‌టాప్‌లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, లైటర్లు, అగ్గిపెట్టెలు, పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్లు, పర్ఫ్యూమ్స్, బ్యాగులు, బయటి తిండి పదార్థాలు.
* ముఖ్య గమనిక: స్టేడియం దగ్గర ఐటమ్స్ దాచుకోవడానికి క్లోక్ రూమ్ సౌకర్యం లేదు. అందుకే ఈ వస్తువులను తెచ్చుకోకపోవడమే బెటర్.

**రూట్ మ్యాప్ ఇదీ..**

* మ్యాచ్‌లు జరిగే టైంలో ఉప్పల్ వైపు భారీ వాహనాల రాకపోకలను నిలిపివేశారు.
* మళ్లింపు: ఘటకేసర్ నుంచి వచ్చే లారీలు, ప్రైవేట్ బస్సులను మెహఫిల్ దగ్గర నాగోల్ వైపు మళ్లిస్తారు.
* ఎల్బీనగర్ నుంచి వచ్చే వాటిని నాగోల్ మెట్రో దగ్గర మళ్లిస్తారు.
* పార్కింగ్: హబ్సిగూడ వైపు వచ్చే వాళ్లు పెంగ్విన్ గ్రౌండ్స్‌లో, రామంతాపూర్ వైపు వచ్చే వాళ్లు DSL ఓపెన్ ప్లేస్‌లో వాహనాలు పార్క్ చేయాలి.
* సూచన: ట్రాఫిక్ కింద పడకుండా ఉండాలంటే ప్రేక్షకులు మెట్రో లేదా ఆర్టీసీ బస్సుల్లో రావడం ఉత్తమమని పోలీసులు సూచించారు.

**ప్రత్యేక నిఘా.. సేవలూ రెడీ.**

* షీ టీమ్స్: స్టేడియంలో ఈవ్ టీజింగ్ జరగకుండా షీ టీమ్స్ నిఘా వేసి ఉంచుతాయి.
* ఎమర్జెన్సీ: అత్యవసర చికిత్స కోసం 5 అంబులెన్సులు, అగ్నిప్రమాదాల నివారణకు 4 ఫైర్ ఇంజన్లను స్టేడియం వద్దే అందుబాటులో ఉంచారు.
* డిజిటల్ టికెట్స్: ఏప్రిల్ 13 నుంచి జరిగే మ్యాచ్‌లకు డిజిటల్ టికెటింగ్ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నారు.

## సిటీలో 'ఎండీఎంఏ' కలకలం.. ఇద్దరు పెడ్లర్ల అరెస్ట్!

* **నాగోల్ ఎక్స్ రోడ్ వద్ద పట్టుకున్న ఎస్ఓటీ, పోలీసులు**
* **25.65 గ్రాముల డ్రగ్స్, 2 బైకులు స్వాధీనం**
* **మెయిన్ విలన్ అన్సారీ కోసం వేట..**


ఎల్బీనగర్, ఏప్రిల్ 2 (భారత శక్తి) : గ్రేటర్ సిటీలో డ్రగ్స్ దందా మళ్లీ పడగ విప్పింది. తాజాగా మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో భారీగా ఎండీఎంఏ డ్రగ్స్ పట్టుబడటం కలకలం రేపింది. ఎస్ఓటీ ఎల్బీనగర్ జోన్ మరియు నాగోల్ పోలీసులు జరిపిన జాయింట్ ఆపరేషన్‌లో ఇద్దరు కేటుగాళ్లను అరెస్ట్ చేసి, వారి నుంచి సుమారు రూ. 3.61 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

**సన్ సిటీ దోస్తీ.. డ్రగ్స్ దందా!**

పోలీసుల వివరాల ప్రకారం.. టోలిచౌకికి చెందిన జునైద్ రజా సిద్ధిఖీ (36) ఒక ఐటీ కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. కలకత్తాకు చెందిన సునీల్ సుబ్బా అలియాస్ జానీ (29) బండ్లగూడలోని సన్ సిటీలో ఉంటున్నాడు. గతంలో వీరిద్దరూ కలిసి ఓ రెస్టారెంట్ నడిపేవారు. ఈ క్రమంలోనే వీరికి మహ్మద్ అన్సారీ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అన్సారీ హిమాచల్ ప్రదేశ్ నుంచి డ్రగ్స్ తెప్పించి, రాజు అనే మరో వ్యక్తి ద్వారా ఈ జునైద్, సునీల్‌లకు అందజేసేవాడు. తక్కువ టైంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో ఈ ఇద్దరూ పెడ్లర్లుగా మారి సిటీలో డ్రగ్స్ సప్లై చేయడం మొదలుపెట్టారు.










**పక్కా ప్లాన్‌తో పట్టుకున్నారు..**

డ్రగ్స్ రవాణా జరుగుతోందన్న పక్కా సమాచారంతో మల్కాజిగిరి ఎస్ఓటీ, నాగోల్ పోలీసులు ఏప్రిల్ 1వ తేదీ సాయంత్రం నాగోల్ ఎక్స్ రోడ్ వద్ద నిఘా పెట్టారు. రెండు యాక్టివా వాహనాలపై అనుమానాస్పదంగా వస్తున్న జునైద్, సునీల్‌లను ఆపి తనిఖీ చేయగా అసలు విషయం బయటపడింది. డిక్కీలోని నల్లటి బ్యాగులో పాలిథిన్ కవర్లలో దాచిన 25.65 గ్రాముల ఎండీఎంఏ దొరికింది. దీంతో నిందితులను అరెస్ట్ చేసి డ్రగ్స్‌తో పాటు 3 ఫోన్లు, నగదు, వెయింగ్ మెషిన్, రెండు బైకులను సీజ్ చేశారు.

**సూత్రధారుల కోసం గాలింపు**

ప్రస్తుతం అరెస్ట్ అయిన ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు. అయితే ఈ ముఠాలో కీలక సూత్రధారులైన మహ్మద్ అన్సారీ, రాజు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వీరి కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయాలు జరిగితే వెంటనే సమాచారం ఇవ్వాలని మల్కాజిగిరి పోలీసులు కోరారు.



## అమరావతి రాజధానికి మద్దతుగా దీపాల వెలుగులు

పోరుమామిళ్ల, భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 02: అమరావతికి పట్టిన గ్రహణం వీడింది. ప్రజా రాజధానికి పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత వచ్చింది. ఈ ఆనంద సమయాన ఉభయ సభల్లో ఇందుకు సహకరించిన పార్టీలకు, నేతలకు, భారతదేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలపడానికి ఈరోజు సాయంత్రం కమ్మవారిపల్లి టీడీపీ పార్టీ ఆఫీస్ నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దీపాలు వెలిగించి 'మన రాజధాని అమరావతి'కి దీపహారతులు పట్టారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.